www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 138 గురువారం, ఫిబ్రవరి 12, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400


## మూడు కార్పోరేషన్లుగా

# హైదరాబాద్







### జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

### జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్

**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగు తుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లను జోన్లుగా నిర్ణయించింది. ఆయా జోన్ల పరిధిలో సర్కిళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ జోన్: ఆదిభట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్. చార్మినార్ జోన్: సంతోష్ నగర్, యాకత్‌పురా, మలక్‌పేట, చార్మినార్, మూసారాంబాగ్. ఖైరతాబాద్ జోన్: మిగతా2లో...

# అసెంబ్లీలో సబ్జక్ట్‌పై అవగాహనతో రావాలి

### ● ఆవు కథలు చెప్పి తప్పించుకోరాదు ● ప్రతిరోజూ అటెండెన్స్ ఉండాల్సిందే ● ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచన



**అమరావతి,ఫిబ్రవరి 11 :** వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా చేసుకోవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు. సమస్యలను చర్చించి సిద్ధంగా ఉండాలన్నారు. సబ్జక్ట్‌పై ప్రిపేర్ రావాలని అన్నారు. ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలలుగా కూటమి నేతల ఐక్యత కొనసాగుతోందని చెప్పారు. కింది స్థాయిలోనూ ఇదే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల నేతలు సమావేశాలు పెట్టుకుంటూ ఐక్యత పెంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ మిగతా2లో...

## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

### జనగణమన కంటే ముందే వందేమాతరం

### ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11 :** అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ మేరకు మిగతా2లో...

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

### - ఎక్స్ వేదికగా కెటిఆర్ తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అలానే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఫైర్ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ మిగతా2లో...

## కరీంనగర్‌లో ఓటేసిన బండి దంపతులు


### ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌కు చిత్తశుద్ది లేదని వ్యాఖ్య

### కెసిఆర్‌పై చర్యలకు వెనకాడుతున్నారని విమర్శ




**కరీంనగర్,ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జ్యోతినగర్ ఎస్ఆర్ హైస్కూల్లో కుటుంబ సభ్యులతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేస్తున్నారో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ రెడ్డివి ఊకదంపుడు ప్రసంగాలు మాత్రమే అని ఎద్దేవా చేశారు. మిగతా2లో...

## మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే




- అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు
- 7 కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్, 2 బిజెపి గెలుపు
- పలుచోట్ల ఎంఐఎం కీలకం కానుందని వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** తెలంగా ణలో మున్సిపల్ ఎన్నికలు కోలాహలం ముగిసింది. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివెళ్లారు. మిగతా2లో...

## అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

### ● వాణిజ్య ఒప్పందంతో అమెరికాకే లాభం ● ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ, హర్దీప్ పురిల ప్రస్తావ ● బడ్జెట్ చర్చలో రాహుల్ విమర్శలు ● రాహుల్ వ్యాఖ్యలపై గందరగోళం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11 :** అమె రికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు. తన ప్రసం గంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభా వం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న మిగతా2లో...

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు

- ● 14న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్
- ● 15,16. సెలవులు..17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ
- ● 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు
- ● బిఎసి సమావేశంలో సమావేశాల నిర్వహణపై నిర్ణయం




**అమరావతి,ఫిబ్రవరి 11 :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 7 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నా రు. 14 ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తారు. అసె ంబ్లీ సమావేశాల నిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మార్చి 7వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజూ మిగతా2లో...

## ఓటేసిన పలువురు ప్రముఖులు





2లో

- కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్
- మధిరలో ఓటేసిన భట్టి విక్రమార్క

## మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిపోగా.. బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే, ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. వారి అంచనాల మేరకు మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబుబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు ప్రదర్శించింది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానున్నదని వెల్లడించింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని చెప్పింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకోనుందని సర్వే చెప్పింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి, వాటిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు కోలుకోలేని దెబ్బ తీసేలా ఉన్నాయని తెలిపింది.. ఒక్క మున్సిపల్ కార్పొరేషన్‌ను కూడా గెలుచుకునే అవకాశం ఆ పార్టీకి లేదని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ కార్పొరేషన్లలో అధికార పీఠాన్ని నిర్ణయించడంలో ఎంఐఎం కీలక పాత్ర పోషించనుందని సర్వే వెల్లడించింది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 36శాతం , బీఆర్ఎస్ 29.7శాతం, బీజేపీ 19.3శాతం ఓట్లను సాధించవచ్చని సర్వే పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 1210-1290 వార్డులను, బీఆర్ఎస్ 860-930 వార్డులను, బీజేపీ 250-270 వార్డులను గెలుచుకునే అవకాశం ఉందని సర్వే చెబుతోంది. మొత్తంగా చూస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత పటిష్టం చేసుకోగా, బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయనే విధంగా సర్వే ఫలితాలు వెలువరించింది రామగుండంలో కాంగ్రెస్ 30-34, బీఆర్ఎస్ 16-20, బీజేపీ 3-6, ఇతరులు 4-7 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మంచిర్యాలలో కాంగ్రెస్ 39-43, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-9, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కొత్తగూడెంలో కాంగ్రెస్ 28-34, బీఆర్ఎస్ 7-9, సీపీఐ 14-16, ఇతరులు 2-4 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ 26-30, బీఆర్ఎస్ 18-22, బీజేపీ 6-8, ఎంఐఎం 2-4, ఇతరులు 0-1 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. నల్లగొండలో కాంగ్రెస్ 21-26, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-10, ఎంఐఎం 2-4, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం. నిజామాబాద్ లో కాంగ్రెస్ 10-16, బీఆర్ఎస్ 2-4, బీజేపీ 26-31, ఎంఐఎం 8-12, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కరీంనగర్ లో కాంగ్రెస్ 14-16, బీఆర్ఎస్ 10-12, బీజేపీ 24-29, ఎంఐఎం 6-9, ఇతరులు 1-3 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మొత్తంగా 68-76 మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. 29-36 మున్సిపాలిటీలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, 3-5 బీజేపీ, 0-1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తన సర్వే ఫలితాల్లో పేర్కొంది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి 36 శాతం, బీఆర్ఎస్ కు 29.7 శాతం, బీజేపీకి 19.3 శాతం, ఏఐఎంఐకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. కాంగ్రెస్ పార్టీ 1210-1290, బీఆర్ఎస్ 860-930, బీజేపీ 250-270, ఏఐఎంఐఎం 35-44, సీపీఐ 12-17, సీపీఎం 10-14, ఇతరులు 90-110 వార్డులు గెలుపొందే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని సర్వే అంచనా వేసింది.

## కరీంనగర్‌లో ఓటేసిన బండి దంపతులు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్‌కు రేవంత్ భయపడుతున్నారా? కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోరా? అని మంత్రి ప్రశ్నించారు. అంతేకాకుండా.. రేవంత్ రెడ్డికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ.. రైతులపై లేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. యూరియా పక్కదారి పడుతున్నా ఏమీపట్టడం లేదా అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్‌లో యూరియా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని విమర్శించడం తప్ప.. రాష్ట్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ద్రోహి అంటూ వ్యాఖ్యానించారు. టీవీల ముందు తప్ప.. రైతుల పట్ల బాధ్యత లేదా అని, యూరియా మీద కనీసం సమీక్ష చేయరా అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో రైతులు గోసపడారని మంత్రి అన్నారు.

## ఎన్నికల అధికారుల తీరుపై ఎంపి ఆగ్రహం



**నిజామాబాద్,ఫిబ్రవరి 11 :** నిజామాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ హల్‌చల్ చేశారు. హరిచరణ్ మార్వాడీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో పోలీసులు, ఎన్నికల సిబ్బందిపై అర్వింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థిని పోలీసులు బయటకు పంపేశారని, ఎన్నికల సిబ్బంది తమకు సహకరించడం లేదని ఎంపీకి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎంపీ.. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. సంగతి చూస్తాను అని పోలీసులను ఉద్దేశించి హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం పంపిన ఎంపీ అర్వింద్.. బీజేపీ అభ్యర్థిని బయటకు పంపిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం గం.9:00 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 14న బడ్జెట్ సమావేశం నిర్వహించనుంది. 15, 16న సెలవులు కాబట్టి 17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ, 18న రాష్ట్ర పద్దుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరణ ఉంటుంది. 19వ తేదీ నుంచి 8 పనిదినాలు, డిమాండ్ల గ్రాంట్లపై అసెంబ్లీ బీఏసీ చర్చించనుంది ఈ నెల 28న శనివారం నాడు కూడా అసెంబ్లీ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. మార్చి 1, 2, 3వ తేదీల్లో అసెంబ్లీకి సెలవు దినాలుగా నిర్ణయించింది. మార్చి 6, 7న బడ్జెట్‌పై మరోసారి చర్చించనున్నారు. ఆ తర్వాత అవసరం మేరకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలా? వద్దా? అనే విషయమై అసెంబ్లీ బీఏసీ నిర్ణయించనుంది. అసెంబ్లీ సమావేశాల్లో రోజూ జీరో అవర్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించను న్నారు. 15 ఆదివారం కాగా.. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించను న్నారు. మార్చి 1, 2, 3 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. మార్చి 6న అమరావతిలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగించాలని.. రోజూ జీరో అవర్ నిర్వహించాలని బీఏసీ భేటీలో నిర్ణయిం చారు. డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై 8 రోజుల పాటు చర్చ జరగనుంది.

ఆరు ఆర్డినెన్స్‌లకు సభ ఆమోదం తెలపనుంది. సమావేశాల సందర్భంగా పలు కీలక చర్చలు, బిల్లుల ఆమోదం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వ విధానాలు, ఆర్థిక ప్రణాళికలపై ప్రతిపక్షం నుంచి తీవ్ర చర్చలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బ్జడెట్ సమావేశాల మధ్యలో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించను న్నారు. సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా, పరిపాలనా పరంగా కీలకంగా మారనున్నాయి.

## అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించ లేదన్నారు. ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావం తులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటిం చిందని రాహుల్ గాంధీ అన్నారు.మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనీల్ అంబానీ పేరు వచ్చినా.. ఎందుకు జైలులో పెట్టలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించా రు. వ్యాపారవేత్త అనీల్ అంబానీ ఎందుకు జైలులో లేదని నేను అడగాలనుకుంటున్నాను? దీనికి కారణం ఆయన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది. అతన్ని (అనీల్ అంబానీ) ఎప్‌స్టీన్‌కు పరిచయం చేసిన హర్‌దీప్ పూరిని కూడా నేను ఒకటి అడగాలనుకుంటున్నాను. అతన్ని ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు. హర్దీప్ పూరికి అతన్ని ఎవరు పరిచేశారో తెలుసు' అని అన్నారు. పరోక్షంగా రాహుల్ మోడీనుద్దేశించి వ్యాఖ్యానిం చారు. బ్జడెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్‌ల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానం లో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు.అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బ్జడెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పిసిసి చీఫ్



**నిజామాబాద్,ఫిబ్రవరి 11 :** పట్టణంలోని సన్ ఫ్లవర్ హైస్కూల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు అని, ఓటింగ్ శాతం పెరిగినప్పుడే సమాజానికి మేలు చేసే నాణ్యమైన నాయకులు వస్తారని పేర్కొన్నారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ విజయం ఖాయ మని ధీమా వ్యక్తం చేస్తూనే, బీజేపీ మతం పేరు తో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తోందని విమర్శి ంచారు. అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్య తగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అసెంబ్లీలో సబ్జక్ట్‌పై అవగాహనతో రావాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని స్జబెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఉండాలి. నేను కూడా రోజూ ఉదయం 11 గంటల నుంచి సెషన్ అయ్యే వరకూ అసెంబ్లీలో ఉంటా. సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. అక్కడ ఏం మాట్లాడినా వారి కోసమేనని గ్రహించాలి. అనుకున్న విషయాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న లబ్ధిని ఎప్పటికప్పుడు చెప్పాలి. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90వేల కోట్లకు పైగా రైల్వే పనులు జరుగుతున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ రూ.450 కోట్ల నష్టంలో ఉంది. నష్టాలను అధిగమించి రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామం. కేంద్ర ప్రాయోజికత కార్యక్రమాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. అన్ని మతాలను గౌరవించాలి.. భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకూడదు. జగన్‌కు మతాలపై గౌరవం లేనందునే వైకాపా హయాంలో రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయి. తిరుమల శ్రీవారి లడ్డూతో పాటు ఎక్కడ వీలైతే అక్కడ కల్తీకి పాల్పడ్డారు' అని చంద్రబాబు అన్నారు.

## వందేమాతర గీతం ఇక తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండా అన్ని పౌరపురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని తెలిపింది. అయితే సినిమా హాళ్లలో దీనిని ప్రదర్శించాల్సిన అవసరం లేదని నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా.. అంతరాయం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. కొత్త నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలుశిక్ష విధించనున్నారు.ఇదిలా ఉంటే.. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాతరాన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ఉత్తర్వులు వచ్చాయి. అందులో ఆరు చరణాలను పాడాలని కేంద్రం పేర్కొంది. వాటిని 3 నిమిషాల 10 సెకన్లలో ఆలపించాలి. స్వాతంత్య్ర పోరాట సమయంలో ముస్లింలీగ్ అభ్యంతరాల మేరకు.. ఆరు భాగాల్లోంచి ఎలాంటి మతపరమైన ప్రస్తావనా లేని తొలి రెండింటిని మాత్రమే కాంగ్రెస్ స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం వివాదంలేని తొలి రెండు భాగాలతో.. వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించింది.

## ఓటేసిన పలువురు ప్రముఖులు

● కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్ ● మధిరలో ఓటేసిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఫిబ్రవరి 11 :** మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో ఓటేశారు. నిజామాబాద్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కను వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

## భూపాలపల్లిలో లక్ష రూపాయాలు సీజ్

**జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి 11:** మున్సిపల్ ఎన్నికల వేళ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోలింగ్ కేంద్రం సమీపంలో రూ.లక్ష రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 22వ వార్డులోని పోలింగ్ కేంద్రం సమీపంలోని ఒక బండ కింద డబ్బులు దాచి, ఓటర్లకు పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకుల చేతిలో ఉన్న డబ్బును పోలీసులు సీజ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈ డబ్బులను పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బుర్రా సదానందాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కాంగ్రెస్ ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండిం చారు. పట్టుబడిన సొమ్ముతో తమకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కావాలనే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. నగామలో మున్సిపల్ ఎన్నికలో నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని ఓటర్లు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు చేయలేదని వాపోతున్నారు. వృద్ధుల కోసం వీల్ చైర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో వారిని చేతులపైనే మోసుకెళ్లాల్సి వస్తుంది.

## మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బోరబండ, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట. రాజేంద్రనగర్ జోన్: రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్, గోల్కొండ జోన్: గోషామహల్, కార్వాన్, గోల్కొండ, మెహిదీపట్నం, మాసాబ్ ట్యాంక్. సికింద్రాబాద్ జోన్: కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్‌పేట్, తార్నాక, మెట్టుగూడ

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)


పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది. పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్.. ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్య కాండకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు' అని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా లూటీ చేసిన వేలకోట్ల ప్రజాధనంతో ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసు శాఖను అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్టాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# చెరువుకు... 'చంద్ర'గ్రహణం

- బట్టీల నిర్వహణతో... ఆరోగ్యాలు విలవిల
- ముడుపుల మత్తులో రెవెన్యూ అధికారులు
- అధికారులు మనోళ్లే అంటున్న నిర్వాహకుడు







**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)**
గాగిల్లాపూర్ ప్రాంతంలో కోతినారు చెరువుకు చంద్రగ్రహణం పట్టిందా...! ఇటుక బట్టీ నిర్వహణతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందా...? అధికారులను మేనేజ్ చేశా అంటున్న నిర్వాహకుడు మాటలు నిజమేనా...? అనే ప్రశ్నలకు అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఒకే ప్రాంతంలో ఇటుక బట్టీలను నిర్వహించడం వలన కోతినూరు చెరువు కాలుష్యం బారిన పడినట్లు చెరువును చూసిన వారికి స్పష్టంగా అర్థమవుతుంది. ఇక 'వ్యాపారం నిర్వహించాలంటే అధికారులను మేనేజ్ చేయాల్సిందేనని' స్వయంగా ఆయనే సన్నిహితుల వద్ద చెప్పుకున్నాడు అంటే అది నిజమని నమ్మాలా.. లేక అబద్ధమని కొట్టివేయాలా .. అంటే అధికారులే దీనికి జవాబు చెప్పాలి.

**దుమ్ము ధూళితో సతమతం.**
అక్రమంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలు స్థానిక ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయి. బట్టీల నుంచి ఎగసిపడుతున్న దుమ్ము, ధూళి కారణంగా గ్రామ ప్రజలు శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీల నిర్వహణ వల్ల పరిసర ప్రాంతాల పర్యావరణం దెబ్బతింటుందని ప్రజలు నెత్తి నోరు కొట్టుకున్న కనీసం బట్టి నిర్వహణ ప్రాంతాన్ని అధికారుల సందర్శించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు సమీపంలో బట్టీలు ఏర్పాటు చేయడంతో చెరువు నీరు కాలుష్యానికి గురవుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. చెరువులో పడే బూడిద, వ్యర్థాలు నీటి నాణ్యతను తగ్గించి, పశువులు రైతులకు కూడా ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ బట్టీల నిర్వాహకులతో కొందరు అధికారులు కుమ్మక్కయ్యారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

**డబ్బులతో ఎరా...**
సదరు ఇటుక బట్టీల నిర్వాహకుడు ఆ ప్రాంతంలో కొంతమంది కార్మికులను ఏర్పాటు చేసుకొని నిత్యం బట్టిలో పనిచేసే కార్మికుల చేత వెట్టి చాకిరి చేస్తున్నట్లు స్పష్టమవుతుంది. యజమాని చెప్పిన పనిని అనుకున్న సమయంలో చేయకపోతే ప్రైవేటు మూకల చేత కార్మికులను బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. ఇంత జరుగుతున్న దుండిగల్ గండి మైసమ్మ రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించకపోవడంపై మరింత వివాదం రాజుకుంటుంది. నిజంగా వారు బట్టి నిర్వాహకుడుతో లాలూచీ లేకపోతే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బట్టి పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.





గురువారం, ఫిబ్రవరి 13, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 4

# బౌరంపేటలో అక్రమ నిర్మాణం

## గతంలో స్లాబులను కూల్చిన అధికారులు - తిరిగి నిర్మించుకున్న యజమానులు




టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఈయకపోతే కూల్చివేతలు ఇలా...




టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇస్తే తిరిగే నిర్మాణం ఇలాగా.

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 11(పీపుల్స్ న్యూస్)**

అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయడంలో దుండిగల్ సర్కిల్ 59 అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపి స్తున్నారు. బౌరంపేట డాలర్ డ్రీమ్స్ కాలనీలో అనుమతులకు మించి నిర్మాణం జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ చూస్తూ ఊరుకోవడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు.కాలనీలో ప్లాట్ నెంబర్ 5 లో భారీ సెల్లార్ నిర్మాణం చేసి పూర్తి కమర్షియల్ గా భవనాన్ని తీర్చిదిద్దారు. నిబంధనలకు విరుద్ధంగా భారీ సెల్లార్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్పై , అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ సెల్లోర్ నిర్మాణం భద్రతా ప్రమాణాలకు విరుద్ధమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో భవనాల స్థిరత్వానికి కూడా ముప్పుగా మారే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

ఇక టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణాన్ని నిలిపివేయాల్సిన బదులు, పనులు కొనసాగేందుకు సహకరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం లేకుండా ఇంత పెద్ద స్థాయిలో అక్రమ నిర్మాణం జరగడం సాధ్యం కాదని ప్రజలు అంటున్నారు.



ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిబంధనలు పరిశీలించి అక్రమాలు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నగరంలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కట్టడి లేకపోతే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్థానిక ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటారా అనే ప్రశ్న ఇప్పుడు ఎదురవుతోంది.

**అధికారుల నిర్లక్ష్యం వీడాలి.**

అక్రమ నిర్మాణాలను ముందుగానే గుర్తించి వెంటనే కట్టడి చేయడం అధికారుల ప్రాథమిక ధర్మం. అనుమతులు లేకుండా జరుగుతున్న పనులను నిర్లక్ష్యం చేయడం వల్ల తరువాత పెద్ద సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వలు, ట్రాఫిక్ సమస్యలు, భద్రతా లోపాలు వంటి సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. అందువల్ల ప్రారంభ దశలోనే తనిఖీలు నిర్వహించి చట్ట విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను ఆపడం అత్యవసరం.

అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేసి నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలి. అవసరమైతే కూల్చివేత చర్యలు కూడా చేపట్టి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. అలాగే అక్రమాలకు పాల్పడుతున్న వారికి జరిమానాలు విధించడం ద్వారా ఇతరులకు హెచ్చరికగా నిలవాలి.

అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమాలు పెరిగితే ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుందని గుర్తించాలి.ప్రజా ప్రయోజనాలను కాపాడడం ప్రతి ప్రభుత్వ అధికారికి ప్రధాన బాధ్యత.

పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తేనే నగర అభివృద్ధి సక్రమ దిశలో సాగుతుంది. అందుకే అధికారులు తమ ధర్మాన్ని నెరవేర్చుతూ అక్రమ నిర్మాణాలను పూర్తిగా అరికట్టాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## తుల్జా భవాని మాతని దర్శించుకున్న ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్కనాగరాజు





**హైదరాబాద్, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ ) :** 51వ శక్తి పీఠాలలో ఒకటైన మహారాష్ట్ర తుల్జాపూర్ లో ఉన్నటువంటి తుల్జా భవాని మాతను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్కనాగరాజు కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. తుల్జా భవాని మాతని దర్శించుకున్న కర్కనాగరాజు హారతి , అభిషేకంలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

## పోలింగ్ ప్రక్రియను ను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లీ












**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ ) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలోని పోలింగ్ బూతులలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ను సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లీ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా బుధవారం ఉదయం ఆలియాబాదులోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, మూడుచింతలపల్లి లోని జగ్గన్ గూడ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటిలోని రాజబొల్లారంలో గల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో నిర్వహిస్తున్న ఓటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ లు తనిఖీ చేసారు. బూతులలో పోలింగ్ విధానాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎంత మంది ఓటు వేసారని ప్రిసైడింగ్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసారా అని, వీల్ ఛైర్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓటు వేయడానికి వీల్ ఛైర్ లో వచ్చిన వృద్ధురాలితో మీ పేరు ఏమిటి, ఎంత వయసు అని కలెక్టర్ అడుగగా, తన పేరు కిష్టమ్మ, తన వయసు 65 సంవత్సరాలని ఓటు వేయడానికి వచ్చానని ఆనందంగా తెలియజేశారు.

## ఓటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు






**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ ) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని అత్యంత సమస్యాత్మక ,సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్‌కాస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో నిరంతర సూక్ష్మ పరిశీలించి పర్యవేక్షించారు.

# టౌన్ ప్లానింగ్ లో స్పందన లేదు

- పనిలో ఉన్నానంటూ.. దాటవేత.
- అక్రమార్కులతో.. చేతులు కలిపారా..?





**జూబ్లీ హిల్స్: ఫిబ్రవరి 11 ( పీపుల్స్ న్యూస్)**

అక్రమ నిర్మాణాలను కట్టడి చేసి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచవలసిన అధికారులు అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూసఫ్ గూడా సర్కిల్ 38 పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నపటికి అధికారులు మాత్రం నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, వాటిపై చర్యలు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. మధురానగర్ ప్లాట్ నెంబర్ +-41లో ఓ నిర్మాణదారుడు అనుమతులకు మించి అక్రమ నిర్మాణం చేస్తున్నారు. ఇంటి నిర్మాణం పూర్తికాకుండానే బయటవైపు గోడలకు రంగులు వేసి లోపల నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం పై స్థానిక ప్రజలు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పట్టించుకోలేదు.

**అక్రమ నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులకు కనబడలేదా..?**

సర్కిల్ 38 యూసఫ్ గూడాలో పట్టణ ప్రణాళిక విభాగపు సిబ్బంది పనితీరు ఆశించిన స్థాయిలో లేదు. మధురానగర్ లోని హెచ్ 41 లో నిర్మాణదారుడు అక్రమ నిర్మాణాన్ని పూర్తి చేసే వరకు అధికారులకు ఎందుకు ఆ నిర్మాణం కనపడలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రంగులు వేసిన తర్వాత హడావుడిగా నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు అధికారులు నటిస్తున్నారే తప్ప, ప్రజలకు గాని ప్రభుత్వానికి గాని ఎలాంటి ఉపయోగం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**పనిలో ఉన్నామంటూ.... దాటవేత.**

ప్రభుత్వ ఉద్యోగులు అంటే కేవలం వేతనం కోసం పనిచేయడమే కాదు.. ప్రజలకు సేవ చేయాలనే బాధ్యతతో కూడిన కర్తవ్యం. అయితే కొందరు అధికారులు వేతనాలు క్రమం తప్పకుండా తీసుకుంటూ, తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఫిర్యాదు చేసేందుకు కొందరు అధికారుల కోసం రాగా ... వారు మాత్రం అందుబాటులో లేకపోగా .. ఫోన్ ద్వారా సంప్రదిస్తే “పనిలో ఉన్నాం.... చేస్తాం.. చూస్తాం..” అనే సమాధానం ప్రజలకు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉండగా, సంబంధిత అధికారులు మాత్రం స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. చివరకు ఇంటి నిర్మాణం కోసం అనుమతి తీసుకునేందుకు వచ్చినా కూడా కార్యాలయాలలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు ఉన్నాయి.

## తల్లిదండ్రుల చెంతకు చేరిన అక్కా చెల్లెళ్లు





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ ) :** తండ్రి మందలించాడనే కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయిన అక్కా చెల్లెళ్లు (21), (14) జీడిమెట్ల పోలీసులు క్షేమంగా గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. జీడిమెట్ల ఇన్ స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇద్దరు అమ్మాయిలు ఇంటి నుంచి వెళ్లిపోయారని వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో ఆర్టీసీ బస్సుల వివరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు. విజయవాడ సమీపంలో వీరి ఆచూకీని గుర్తించి వారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లలను క్షేమంగా తిరిగి ఇంటికి చేర్చినందుకు జీడిమెట్ల పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం









**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ ) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఇతర అధికారులతో కలిసి బందోబస్తును బుధవారం పరిశీలించారు. సీపీ ముందుగా కుత్బుల్లాపూర్ జోన్ లోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎల్లంపేట మున్సిపాలిటీలోని పలు పోలింగ్ కేంద్రాల్లో పర్యటించారు. అనంతరం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధి లోని అలియాబాద్ మున్సిపాలిటీలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా శేరిలింగంపల్లి జోన్ లోని పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలలోని ఇంద్రేశం ఎంపీయుపీ స్కూల్, ఇస్నాపూర్ జెడ్పీహెచ్ స్కూల్, చిట్కూల్ ఎంపీపీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి డిసిపి సీ. హెచ్. శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జ్ డిసిపి సాయి మనోహర్, ఎస్బీ డిసిపి సుధీంద్ర, క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి, డబ్ల్యు అండ్ ఎస్ డబ్ల్యూ డిసిపి సృజన కరణం, పీడీ సెల్ ఏడీసీపీ సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ ఏడీసీపీ పురుషోత్తం, శేరిలింగంపల్లి ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి ఉన్నారు.

# వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)**ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా మున్సిపాలిటీ కి మొదటి సారిగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామప్ప ను సందర్శించిన విదేశీయులు







**(రామప్పములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)** మండలంలోనీ పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయంను బుధవారం సింగపూర్, అమెరికా. జపాన్ దేశాలకు చెందిన మేరి, జాన్ బోమన్, యేహి ఓబేర్ల్ లు సందర్శించారు, వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు, ఆలయ చరిత్ర శిల్పకళ వైభవం గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు, వారి వెంట టూరిస్ట్ పోలీస్ లు భద్రు, శ్రీకాంత్, తథితరులు ఉన్నారు

# కౌంటింగ్ ఏజెంట్లతో దిశానిర్దేశం చేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కాకులమర్రి లక్ష్మణ్ బాబు జిల్లా పార్టీ అధ్యక్షులు ముగిసిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పార్టీ కౌంటింగ్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఏజెంట్లకు కీలక సూచనలు చేస్తూ, అనుసరించాల్సిన వ్యూహాలపై వివరించారు.అప్రమత్తతే ఆయుధం: కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్లు మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు కళ్లు కాయలు కాచేలా నిఘా ఉంచాలని, ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలని లక్ష్మణ్ బాబు సూచించడం జరిగింది

# వెంకటాపూర్‌లో పేకాట పంజా

### నాయకపు ఇండ్లు కాలనీ జూదం అడ్డాగా మారింది!
### వెంకటాపూర్ మండల కేంద్రంలోని నాయకపు ఇండ్లు కాలనీలో కొన్ని ప్రాంతాలు పేకాట జూదానికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయనే ఆరోపణలు

**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)**గ్రామస్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పగలు--రాత్రి తేడా లేకుండా జరుగుతున్న ఈ జూదం ఆటలు కుటుంబాల భవిష్యత్తుపై గాఢమైన నీడ వేస్తున్నాయి.ఇళ్లలో భార్యలు దాచిపెట్టిన డబ్బులు భర్తలు తీసుకెళ్లి పేకాటలో పోగొట్టుకుంటున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. రోజుకో కుటుంబం అప్పుల బారిన పడుతుండగా, చేతులారా తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దురవస్థతో కొన్ని కుటుంబాల్లో గొడవలు, అల్లర్లు సర్వసాధారణమయ్యాయని స్థానికులు చెబుతున్నారు.అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే -- ఈ జూదం ప్రభావం యువతపై పడుతుందేమో అన్న భయం. చదువుకోవాల్సిన వయస్సులో విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలవుతారనే ఆందోళన తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతోంది. ఒకవైపు పోలీస్ స్టేషన్ కిలోమీటరు దూరంలోనే ఉన్నప్పటికీ, ఎటువంటి భయం లేకుండా విచ్చలవిడిగా పేకాట కొనసాగుతుండటం గ్రామస్తుల్లో కలకలం రేపుతోంది.పేకాటకు అలవాటుపడి అప్పులు చేయడం, వాటిని తీర్చలేక దొంగతనాలు, మోసాలకు పాల్పడే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సమయానికి అప్పులు చెల్లించలేకపోవడం వల్ల గ్రామం పేరు చెడు గ్రామంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా పోలీసులు, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ఈ జూదం అడ్డాలను మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత విషమించి, ఎన్నో కుటుంబాలు దుర్భర స్థితికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఇప్పుడు ప్రశ్న ఒక్కటే -- అధికారులు మేల్కొంటారా? లేక పేకాట పంజాలో మరిన్ని కుటుంబాలు బలి అవుతాయా? యెలాంటి చర్యలు వుంటాయనేది వేచి చూడాల్సిందే.

# ఈనెల 18 నుండి 20 వరకు రాయినిగూడెంలో తవిటి వారి ఇలవేల్పు గుట్టమీద ముసలయ్య జాతరను జయప్రదం చేయండి


### ఆలయ కమిటీ చైర్మన్ తవిటి నారాయణ



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)**రాయిని గూడెం (ములుగు ) ములుగు మండలంలోని రాయి గూడెం గ్రామంలో తవిటీ వారి ఇలవేల్పు గుట్టమీది ముసలయ్య జాతర ఈనెల 18 నుండి 20 వరకు జరుగుతుందని జాతర ఆలయ కమిటీ చైర్మన్ తవిటి నారాయణ తెలిపారు.ఈ మేరకు ముసలయ్య ఆలయ ప్రాంగణంలోజాతర కమిటీ సమావేశం పుష్ప క్క అధ్యక్ష తన జరిగింది.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తవిటి నారాయణ మాట్లాడుతూ 18 న బుధవారం రోజున గుడి మెలుగుట 19న గురువారం రోజున వనదేవత వచ్చుట 20వ తారీఖున శు క్రవారం రోజున మొక్కులు చెల్లించుట అదే రోజు సాయంత్రంకిలాయి గుట్ట కు వన ప్రవేశం చేయడం జరుగుతుంది. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కవిటి సభ్యులు తవిటి పుస్పక్కతవిటి రాములు.తవిటి సమ్మయ్య. తవిటి రామస్వామి. తవిటి విజయ.సర్పంచ్ ఈసం సునీత ఉప సర్పంచ్ ఎర్ర బెల్లి దేవేందర్ రావు.గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు వజ్జ పాపయ్య. వజ్జ విష్ణు. ఆగబోయిన పోతయ్య. రఘుపతి. వాసం నాగభూషణం. దబ్బాగట్ల స్వామి. తవిటి స్వర్ణ. నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు తీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

### ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లో దొరకని యూరియా..
### అవస్థలుపడుతున్న రైతులు..
### ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను రద్దు చేసి పాతవిధానంలోనే యూరియా అందివ్వాలి...
### ఎం ఆర్ పి ఎస్ (టి ఎస్) జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ
### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్..



**చిట్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఉసురు తీసుతున్నాయని ఎం ఆర్ పి ఎస్-టీ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వాలు యూరియా కోసం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను తీసుకుని వచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బుకింగ్ యాప్ పైన అవగాహన లేక, మరియు రైతులకు స్మార్ట్ ఫోన్ లు లేక అనేక అవస్థలుపడుతున్నారు. బుకింగ్ యాప్ పైన అవగాహన ఉన్న రైతులు యూరియా బుకింగ్ కోసం చూస్తే యూరియా బస్తాలు నిల్వ ఉండటం లేదని, అవసరం లేని రైతులు పెద్ద మొత్తంలో యూరియా బస్తాలు బుకింగ్ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని అన్నారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను రద్దు చేసి, పాతవిధానంలోనే రైతులకు యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి అంబాల అశ్వథామ తదితరులు పాల్గొన్నారు..

# ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (పీపుల్స్ న్యూస్)**ములుగు కొత్త మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 14, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రములో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్ లో అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# తుల్జా భవాని మాతని దర్శించుకున్న ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్కనాగరాజు




**హైదరాబాద్, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ )** : 51వ శక్తి పీఠాలలో ఒకటైన మహారాష్ట్ర తుల్జాపూర్ లో ఉన్నటువంటి తుల్జా భవాని మాతను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్కనాగరాజు కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. తుల్జా భవాని మాతని దర్శించుకున్న కర్కనాగరాజు హారతి , అభిషేకంలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.



# ఓటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు






**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ ) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఓటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని అత్యంత సమస్యాత్మక ,సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్‌కాస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో నిరంతర సూక్ష్మ పరిశీలించి పర్యవేక్షించారు.

# చిన్నారులకు ఏది ఇష్టం... ఏది కష్టం...?

నెలల వయసు నుంచి స్కూల్ వయస్సు వరకు పిల్లలకు పోషకాహారం చాలా అవసరం. కొన్ని రకాల పదార్థాలంటేనే చిన్నారులకు మక్కువ. కొన్ని అంటే మొహం తిప్పుకుంటారు. ఇక్కడ ఏదన్నది కాదు ముఖ్యం వారికి అందాల్సిన పోషకాలు అందుతున్నాయా? లేదా? అన్నది తల్లిదండ్రులు చూసుకోవాల్సిన అంశం. ఈ నేపథ్యంలో ఏ వయసులో ఏ ఆహారం అందించొచ్చన్నది, పోషకాహార, వైద్య నిపుణుల సూచనలు ఎలా ఉన్నాయన్నది తెలుసుకుందాం.

**పసిపిల్లలు**

వీరికి ఈ వయసులో తల్లిపాలు లేదంటే ఫార్ములా మిల్క్ లేదంటే రెండూ కలిపి ఇవ్వొచ్చు. దాదాపుగా అన్ని పోషకాలు తల్లి పాల నుంచి అందుతాయి. కానీ, విటమిన్ డి తగినంత అందదు. అందుకే వీరిని ప్రతీ రోజూ సూర్యోదయం సమయంలో కొంత సమయం పాటు ఎండలో ఉంచితే విటమిన్ డి అందు తుంది. లేదంటే విటమిన్ డి చుక్కల మందు రూపంలో అందించాలి. అలానే ఐరన్ కూడా వీరికి తగినంత అందదు. అందుకే వైద్యులు ఐరన్, జింక్, విటమిన్స్ కూడిన డ్రాప్స్ ను సూచిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పూర్తి పోషకాహారాన్ని తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే వారి నుంచే పిల్లలకు పోషకాలు అందాలి కనుక. తగిన పోషకాహారం తీసుకోవడం వల్ల బ్రెస్ట్ మిల్క్ తగినంత ఉత్పత్తి ఉంటుందని ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు మినహా మరేమీ ఇవ్వకూడదు. పిల్లలకు రెండో ఏడాది ముగిసే వరకు బ్రెస్ట్ ఫీడింగ్ ను కొనసాగించాలి. ఆరు నెలల వయసులో శిశువులు ఘన ఆహారాన్ని తీసుకునేందుకు సిద్ధంగా ఉంటారు. కనుక వారికి రైస్, ఉడికించిన పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. ఏడాది వయసుకు వచ్చిన తర్వాత సాధారణంగా ఇంట్లో తినే ఆహార పదార్థాలను ఒక్కొక్కటి యాడ్ చేయాలి. పిల్లలకు ఈ వయసు నుంచే రుచి తెలుస్తుంది. మంచి ఆహార అలవాట్లకు పునాది పడేది ఇప్పుడే. కొన్నింటి విషయంలో మొహం తిప్పుకుంటుంటే వాటిని పక్కన పెట్టేయకండి. అలా చేస్తే అది జీవితాంతం నిషేధ పదార్థంగా ఉండపోవచ్చు. ఒకవేళ ఏదైనా ఆహార పదార్థం సరి పడడం లేదని భావిస్తే పిల్లల వైద్య నిపుణులకు తెలియజేస్తే వారు తగిన సూచనలు చేస్తారు.

**ఎంత మేర?**

పిల్లలు ఆకలి ఉన్నంత మేర తింటారు. కొంత తిన్న తర్వాత వద్దు అని ముఖం తిప్పుకుంటున్నారంటే వారి కడుపునిండినట్టుగానే అర్థం చేసుకోవాలి. పిల్లలు పెరిగేకొద్దీ వారిలో ఆకలి కూడా అలానే పెరగడం సహజంగానే జరుగుతుంది. ఒకవేళ పిల్లలు సరిగా ఆహారం తినడం లేదని మీరు గమనిస్తే ఆ విషయాన్ని పోషకాహార నిపుణుల దృష్టికి తీసుకెళ్లాలి. అలాగే, బరువు తగ్గుతూ ఉన్నా ఉపేక్షించ కుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

**అన్ని రుచులు**

కొత్త ఆహార పదార్థాలను రుచి చూసేలా చిన్నారులను ప్రోత్సహించాలి. పండ్లు, ఆకు కూరలు, గుడ్లు, కూరగాయలు, యోగర్ట్ లేదా పెరుగు ఇవి చాలా కీలకం. వీటిని పిల్లలు అవాయిడ్ చేయకుండా చూసుకుంటే చాలు. ఏడాది వయసు నుంచి పిల్లలు తోటి కుటుంబ సభ్యులు తినే వాటినే అనుసరిస్తుంటారు. కనుక కుటుంబ సభ్యుల ఆహార అలవాట్లు వారిపై ప్రభావం చూపిస్తాయి. శిశువుల ఆహారం విషయంలో జాతీయ శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల కోసం ఈ లింక్ ను సందర్శించొచ్చు.

**ఏడాది తర్వాత...**

ఎదిగే వయసు కనుక పాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. తల్లిపాలే సరిపోవు కనుక విడిగా పాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎముకలు, దంతాలకు క్యాల్షియం చాలా అవసరం. శరీర నిర్మాణంలో కండరాలతోపాటు ఎముకలకూ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ పాలతో అలర్జీ ఉండి, పిల్లలు తీసుకోకపోతే సోయా మిల్క్, క్యాల్షియంతో కూడిన పండ్ల రసం, రైస్, ఓట్ మీల్ ఇవ్వాలి. ఈ వయసులో వైద్యులు క్యాల్షియం సప్లిమెంట్లను కూడా సూచించొచ్చు. అలాగే, పీచు పదార్థం చాలా అవసరం. ఇచ్చే ఆహారంలో ఇది తగినంత ఉండాలి.

**తక్కువ ఫ్యాట్**

పిల్లలకు ఫ్యాట్ అవసరమే కానీ పరిమితి దాటకూడదు. అందుకే తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారం ఇస్తే సరిపోతుంది. అలాగే, తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్,ట్రాన్స్ ఫ్యాట్ ఉండేలా శ్రద్ధ వహించాలి.

**ఐదేళ్ల తర్వాత శారీరక వృద్ధి**

పిల్లలకు ఐదేళ్ల వయసు నాటికి వారిలో మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుంది. ఐదో ఏట నుంచి వారిలో అసలైన శారీరక వృద్ధి మొదలవుతుంది. ఇందుకోసం వారిలో తగినంత రక్త సరఫరా జరిగేందుకు వీలుగా ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలి. కానీ, తల్లిదండ్రులు నేడు సహజ ఆహారానికి బదులు ప్రాసెస్డ్ ఆహార పదార్థాలైన బిస్కట్లు, శాండ్ విచ్ లు, నూడుల్స్ (ఇవన్నీ ప్రాసెస్ చేసినవి, వేయించినవి), కాండీలు, చాక్లెట్లు ఇవ్వడం జరుగుతోంది. వీటి వల్ల ట్రాన్స్ ఫ్యాట్ పిల్లలకు ఎక్కువ అందుతుంది.



ఫలితంగా వారి శారీరక వృద్ధికి తీవ్ర హాని కలుగుతోందని ప్రముఖపోషకాహార నిపుణులు డాక్టర్ సువర్ణ పాఠక్ తెలిపారు. అలాగే, పిల్లలకు సరైన విటమిన్స్, ముఖ్యమైన పోషకాలు అందవు. ఇది కూడా వారిలో గ్యాస్ట్రో ఇంటెస్టినల్, పేగు సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. సాధారణంగా పిల్లల్లో విటమిన్ డి3 (ఎముకలకు),బి3(నరాలకు),బి12 (కండరాలకు),ఐరన్(రక్తానికి)చాలా అవసరం. పిల్లలు ఎదిగే క్రమంలో వారికి విటమిన్లు, మినరల్స్ తో కూడిన ఆహారం అందించే శ్రద్ధ తీసుకోవాలి. కనీస పోషకాలైన క్యాల్షియం, ప్రొటీన్స్, ఐరన్, విటమిన్స్ తో కూడిన సమతులాహారాన్ని అందించాలని డాక్టర్ సువర్ణ పాఠక్ సూచన.

**హెల్తీ బ్రేక్ ఫాస్ట్**

నేటి కాలం పిల్లలకు స్కూల్, క్రీడలు, ట్యూషన్స్, అదనపు ప్రావీణ్యాల్లో శిక్షణ వంటి వాటితో వారిలో ఉన్న శక్తి అంతా ఆవిరైపోతోంది. అందుకే ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పోషకాహార నిపుణులు డాక్టర్ గీతా ధర్మట్టి పలు రకాల ఆహార మెనూలను తెలియజేస్తున్నారు. 1.బ్రెడ్ స్లయిస్, దోశ, అటుకులు, అన్ని రకాల అల్పాహారాలు. 2.పాలు,పాల పదార్థాలు, గుడ్లు, సోయా మిల్క్. గుడ్లు ఏ రూపంలో అయినా తీసుకోవచ్చు. పాలు రోజూ 150 ఎంఎల్.పెరుగు రోజూ 100 గ్రాములు. పనీర్, చీజ్3. పండ్లు, కూరగాయలు. రుతువుల వారీగా అందుబాటులో ఉండే పండ్లు, యాపిల్, బెర్రీస్, క్యారట్, పచ్చి బఠానీలు తీసుకోవాలి.

**అల్పాహారం ఆప్షన్స్**

మిల్క్ షేక్, పండ్లు లేదా పాలతో కార్న్ ఫ్లేక్స్ లేదా ఓట్స్ కలిపి తీసుకోవచ్చు. అటుకులను కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. ఆమ్లెట్, చపాతీ కలిపి తీసుకోవచ్చు. ఉడికించిన గుడ్డు తినిపించొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం పిల్లలు రోజులో నాలుగు సార్లు ఫుల్ మీల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆహారం కూడా తాజా పండ్ల రసాలు, ప్రొబయోటిక్ పెరుగు, కూరగాయలు (రసాలు, ఉడకబెట్టిన రూపంలో) కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే,చపాతీలు,పరాటాలు కూడా భాగం చేసుకోవాలి. మొలకెత్తిన ధాన్యం, బీన్స్ ను కూడా తీసుకోవడం వల్ల పోషకాహార బలం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

**ధాన్యాలు(గ్రెయిన్స్)**

ఆహారంలో ధాన్యాలు తప్పనిసరి.వీటిలో పోషకాలు, శక్తి అన్నవి పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి.తృణ ధాన్యాలతోపాటు, బ్రెడ్స్, ఓట్స్, బియ్యం తీసుకోవాలి. శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, అధికంగా షుగర్ ఉన్నవి, శాచురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉన్నవి, ఉప్పు, లేదా సోడియం, కేక్స్, బిస్కట్లకు దూరంగా ఉండాలి.

**పండ్లు, కూరగాయలు**

వీటితో నీరు, విటమిన్స్, మినరల్స్, పీచు (ఫైబర్) తగినంత లభిస్తాయి. చిన్నారులు ఐదు భాగాల పండ్లు, కూరగాయలను ఒక రోజులో తీసుకోవాలి.

**ఫ్యాట్స్, నూనెలు**

చిన్న పిల్లలు, టీనేజీ వయసులో ఉన్నవారికి కొవ్వులు, నూనె పదార్థాలు ఎంతో అవసరం. చిన్నారుల మానసిక వృద్ధికి ఇవి తోడ్పడతాయి. కొవ్వు అన్నది మన శరీరంలో ఇంధనంలా పనిచేస్తుంది. ఫ్యాట్ లో కరిగే విటమిన్ ఎ, డీ, ఈ, కే లను శరీరం గ్రహించేలా చేయగలదు. కొవ్వుతో కూడిన పదార్థాలు అధికంగా తీసుకుంటే బరువు పెరగడం, స్థూలకాయం, గుండె జబ్బులు తదితర ప్రమాదాలుంటాయి. అందుకే వీటిని తగినంత మోతాదులో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. నట్స్, అవొకాడో, కార్న్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ ను ఇందుకు ఎంచుకోవచ్చు.

**పాలు, పాల పదార్థాలు**

పాలు, పాల పదార్థాలు ఎన్నో పోషకాలకు నెలవు. వీటిలో విటమిన్ ఎ, డి, బి1, బి2, బి12 విటమిన్లు, మినరల్స్,ముఖ్యంగా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. చిన్నారులు, యుక్త వయసులోకి వచ్చిన వారికి పాలు చాలా అవసరం. ఎముకల వృద్ధికి అవసరమైన క్యాల్షియం అందుతుంది.

**మాంసం, బీన్స్**

మాంసం,పౌల్ట్రీ,చేపలు,బీన్స్, బఠానీలు, గుడ్లు, విత్తనాలు ఎన్నో పోషకాలకు నెలవు. ఆరోగ్యకరమైన ఆహారంలో వీటికి చోటుండాలి. మన శరీరంలో వివిధ రకాల పనులకు అవసరం. మాంసం కూడా విటమిన్ 12, ఐరన్ నిల్వలకు కేంద్రం. ఐరన్ అధికంగా ఉండడంతో అనీమియా నిరోధించడానికి సహాయపడుతుంది. ఎక్కువ మంది పిల్లల్లో కనిపించేది ఇదే. రక్త హీనత కారణంగా నీరసంగా, పాలిపోయినట్టు కనిపిస్తారు. శాకాహారులైతే మాంసానికి ప్రత్యామ్నాయంగా సోయా,బీన్స్,గుడ్లు, పాలు, జున్ను, పెరుగు,పుట్టగొడుగులు,నట్స్,సీడ్స్ను వాడుకోవచ్చు.

**ఎంత మేర పాలు అవసరం?**

2-3 ఏళ్ల మధ్య చిన్నారులకు రెండు కప్పుల పాలు (480 ఎంఎల్) ఇవ్వాలి. 4-8 ఏళ్ల పిల్లలకు రెండున్నర కప్పులు (600 ఎంఎల్) ఇవ్వాలి. 9 ఏళ్లు దాటిన వారికి మూడు కప్పులు (720 ఎంఎల్) ఇవ్వాలని డాక్టర్ దేవయాని బెనర్జీ సూచించారు. కొవ్వు తీసిన పాలు, 1 శాతం ఫ్యాట్ ఉన్న పాలను ఉపయోగించడం మంచిదని ఆమె సూచించారు.

**అనారోగ్యంతో ఉన్నప్పుడు...**

అనారోగ్యంతో ఉన్నప్పుడు కడుపు మాడ్చకూడదు. శక్తితో కూడిన ధాన్యాలు, పాలు, ఉడికించిన కూరగాయలు కొంచెం చొప్పున ఎక్కువ సార్లు అందించాలి.పుష్కలంగా నీరు,ద్రవ పదార్థాలు ఇవ్వాలి.డీహైడ్రేషన్ రాకుండా అవసరమైతే ఓరల్ రీహైడ్రేషన్ ద్రావకాన్ని తాగించాలి.

**పోషకాహారంతో కూడిన భోజన నమూనా**

ఉదయం నిద్ర నుంచి లేచిన తర్వాత ఒక గ్లాస్ గోరు వెచ్చని, ఫ్యాట్ తక్కువగా ఉన్న పాలు అల్పాహారం కింద కోడిగుడ్డు ఆమ్లెట్, ఉల్లిగడ్డలు, టమాటా, పాల కూర, ముడి ధాన్యాలు, యాపిల్.ఉదయం 11 గంటల సమయంలో ఫ్రూట్ సలాడ్, తక్కువ ఫ్యాట్ ఉన్న యోగర్ట్ మధ్యాహ్నం భోజనం కింద రైస్, పండ్ల రసం. మాంసాహారులైతే లీన్ చికెన్. సాయంత్రం పాలకూర, పుట్టగొడుగుల కట్ లెట్. బాదం గింజలతో తాజా పండ్ల రసం (యాపిల్ లేదా జామ లేదా నిమ్మ) రాత్రి భోజనం కింద మల్టీ గ్రెయిన్ (ఒకటికి మించిన ధాన్యాలతో పట్టించిన పిండి) పుల్కాలు, పప్పు, పనీర్, పుట్టగొడుగులతో కూడిన కూర తీసుకోవాలి. నిద్రకు ముందు గ్లాస్ గోరువెచ్చని పాలు తాగాలి.

**గోధుమలు వద్దు**

చిన్నారులకు గోధుమలతో కూడిన ఆహారం ఇవ్వడం సరికాదని డాక్టర్ కాశిష్ ఎ చాబ్రియా అభిప్రాయం. దీనిలో గ్లూటెన్ ఉండడం వల్ల పేగులను జిగటలా మార్చి ఆహారాన్ని సరిగా ముందుకు పోనివ్వదని వివరించారు.చాలా మంది పిల్లలకు గ్లూటెన్ పడదు కనుక, దాన్ని డైట్ నుంచి మినహాయించడం మంచిదంటున్నారు.

**శారీరక కదలికలు**

పిల్లలకు రోజువారీ శారీరక శ్రమ అవసరం. బలమైన ఎముకలు, తగినంత కండరాల బలం కోసం శారీరక కదలికలు ఉండేలా చూడాలి. నడక, పరుగు, ఇతర క్రీడలు ఉపయోగపడతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకం. కనుక వారు చేయడం ద్వారా పిల్లలను ప్రోత్సహించొచ్చు.

**వేటిలో ఏ పోషకాలు**

పిల్లలకు సమతుల పోషకాహారం ఎంతో ప్రాధాన్యమని ఇక్కడ చెప్పుకున్నాం. అవేంటన్న సందేహం రావచ్చు. కనుక పోషకాలు ఏవి, ఎందులోఅవి లభ్యమవుతాయన్నది తెలుసుకోవచ్చు.

**ప్రొటీన్స్**

శరీరంలో కణాల నిర్మాణానికి ప్రొటీన్లు అవసరం. ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు, ఇన్ఫెక్షన్ పై పోరాడేందుకు, ఆక్సిజన్ ను సరఫరా చేసేందుకు ప్రొటీన్లు అవసరం. మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్లు, నట్స్ (బాదం, ఆక్రూట్ తదితర), బీన్స్, పాల ఉత్పత్తుల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

**కార్బోహైడ్రేట్స్**

శరీరానికి శక్తినందించే కీలక వనరులు ఇవి. కొవ్వు, ప్రొటీన్లను శరీర కణజాల నిర్మాణానికి ఉపయోగించేందుకు ఇవి అవసరం. చక్కెరలు, గంజి, పీచు పదార్థాలు ఇలా భిన్న ఆహార పదార్థాల్లో కార్బొహైడ్రేట్స్ తగినంత ఉంటాయి. చిన్నారులకు మాత్రం చక్కెరలు కాకుండా, ఇతర రూపాల్లో ఇవి అందేలా శ్రద్ధ తీసుకోవాలి. బ్రెడ్స్, ధాన్యాలు, బియ్యం, ఆలుగడ్డల్లో కార్బొహైడ్రేట్లు పుష్కలం.

**ఫ్యాట్స్**

కొవ్వు పదార్థాలు పిల్లలకు అధికంగా ఇవ్వకూడదు. కానీ, తగినంత మోతాదు అవసరమే. కొన్ని రకాల పోషకాలను శరీరం తగిన విధంగా వినియోగించుకునేందుకు ఇవి అవసరమవుతాయి. కొవ్వులు అధికంగా ఉండే వాటిలో హోల్ మిల్క్ పదార్థాలు, వంట నూనెలు, మాంసం, చేపలు, నట్స్.

**క్యాల్షియం**

ఎముకలు, దంతాలకు అవసరమైన మూలకం క్యాల్షియం. నరాలకు, రక్తం గడ్డ కట్టేందుకూ, కండరాలకు, గుండె పనితీరుకూ క్యాల్షియం అవసరమవుతుంది. పాలు, పెరుగు, ఐస్ క్రీమ్, గుడ్డు పచ్చసొన, క్యాబేజీ, పాలకూర తదితర పదార్థాల్లో క్యాల్షియం తగినంత లభిస్తుంది.

# 12 జ్యోతిర్లింగాలు ఎక్కడున్నాయో తెలుసా..? వాటి ప్రత్యేకత ఏంటి..?



శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శివుని పూజలో పాల్గొంటారు. ఉపవాసం చేసి, రాత్రి జాగరణ చేస్తారు. ఈ సందర్భంలో 12 జ్యోతిర్లింగాల గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమైనది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ జ్యోతిర్లింగాలకు ప్రతి ఒక్కదానికి విశేషమైన ప్రత్యేకత ఉంది. జ్యోతిర్లింగాలు శివుని కాంతి రూపం అని చెబుతారు. ఈ 12 జ్యోతిర్లింగాలపై శివుని ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని అక్కడ పూజలు చేసిన వారికి శివుని కృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**సోమనాథ జ్యోతిర్లింగం..** గుజరాత్ లోని సౌరాష్ట్రంలో సోమనాథ జ్యోతిర్లింగం మొదటి జ్యోతిర్లింగంగా గుర్తించబడింది. ఇది శివుని ప్రధాన పూజా స్థలాలలో ఒకటి.

**మల్లికార్జున జ్యోతిర్లింగం..** శ్రీశైలం పర్వతంపై కృష్ణానది ఒడ్డున మల్లికార్జున జ్యోతిర్లింగం ఉంది.ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.

**మహాకాలేశ్వర జ్యోతిర్లింగం..** ఉజ్జయినిలో ఉన్న మహాకాలేశ్వర జ్యోతిర్లింగం దక్షిణాభిముఖంగా ఉన్న ఏకైక జ్యోతిర్లింగంగా ప్రసిద్ధి పొందింది. ఇది మధ్యప్రదేశ్ లో ఉంది.

**ఓంకారేశ్వర జ్యోతిర్లింగం..** ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నర్మదా నది ఒడ్డున ఇండోర్ సమీపంలోని మాల్వా ప్రాంతంలో ఉంది.

**భిమాశంకర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని పూణే సమీపంలోని సహ్యాద్రి పర్వత శ్రేణులపై ఉన్న భీమాశంకర జ్యోతిర్లింగం కూడా ప్రధానంగా గుర్తించబడింది.

**కేదారనాథ జ్యోతిర్లింగం..** హిమాలయాల్లో కేదార్ పర్వతంపై ఉన్న కేదారనాథ జ్యోతిర్లింగం ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందింది. ఇది అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భావిస్తారు.

**కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం..** ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం పవిత్ర కాశీలో ప్రసిద్ధి చెందినది. ఇది శివుని అతి ముఖ్యమైన పూజా స్థలాలలో ఒకటి.

**త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ఎంతో విశిష్టమైనది.

**వైద్యనాథ జ్యోతిర్లింగం..** జార?ండ్ లోని దేవఘర్లో ఉన్న వైద్యనాథ జ్యోతిర్లింగం మత విశ్వాసాల ప్రకారం చితాభూమి అని పిలువబడింది. ఇది ప్రధాన జ్యోతిర్లింగాలలో ఒకటి.

**నాగేశ్వర జ్యోతిర్లింగం..** గుజరాత్ లో ద్వారకా పురి సమీపంలో ఉన్న నాగేశ్వర జ్యోతిర్లింగం శివుని ఇష్ట ప్రకారం ప్రసిద్ధి చెందింది.

**రామేశ్వర జ్యోతిర్లింగం..** తమిళనాడులోని రామనాథంలో ఉన్న రామేశ్వర జ్యోతిర్లింగం 11వ జ్యోతిర్లింగంగా గౌరవించబడింది.

**ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని సంభాజీనగర్ లో దౌలతాబాద్ సమీపంలో ఉన్న ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం శివుని 12వ జ్యోతిర్లింగం.

# ఔషధ గుణాల రోజా....ఆరోగ్యానికి రాజా

చూడగానే ఎంతో అందంగా కన్పించే రోజా పూలకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి అందానికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు. రోజా రేకులను తినడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం...

**వీర్యవృద్ధి :** రోజా రేకులు మీ శృంగార జీవితానికి చాలా దోహదం చేస్తాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, రోజా రేకులను రోజూ గుప్పెడు తింటూ వస్తే అవి మన శరీరంలోని దోషాలను పోగొడుతాయి. తద్వారా రక్తశుద్ధి జరుగుతుంది. అంతేకాక సహజంగానే వీటికి వీర్యవృద్ధిని కలిగించే గుణముంది.

**మొటిమలు, నల్లమచ్చలు మటుమాయం :** యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో యువతీ యువకులకు మొహంపై వచ్చే మొటిమలు, తద్వారా ఏర్పడే నల్లమచ్చలను పోగొట్టడంలో రోజా రేకులు సమర్థవంతంగా పనిచేస్తాయి. రేకులను నీటిలో బాగా మరిగించాలి. తర్వాత వాటిని బయటకు తీసి ముద్దగా నూరాలి. దీనికి



ముల్తానీ మట్టి కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వారంలో ఒక్కసారి మీ మొహంపై రాసుకుంటే సత్ఫలితం ఉంటుంది. క్రమేపీ నల్లమచ్చలు తగ్గిపోవడం మీరు గుర్తించవచ్చు. అంతేనా...రోజా రేకులు మీ మొహ చర్మాన్ని ఆరోగ్యవంతంగా కూడా ఉంచడంలో ఇవెంతగానో దోహదపడతాయి.

**రోజా రేకుల కషాయం :** రోజా రేకులతో తయారు చేసే కషాయం కూడా ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్లలో లభించే ఔషధాల కంటే కూడా ఇది బాగా పనిచేస్తుంది. మీ చర్మానికి మెరుపును అందిస్తుంది. చర్మంపై ప్రధానంగా మొహంపై మొటిమల వల్ల ఏర్పడిన కూపములను ఇది తగ్గిస్తుంది. దీనిని మీరు మీ ఇంట్లోనే స్వయంగా తయారు చేసుకోవచ్చు. మీకు కావాల్సిందల్లా రోజా రేకులు, నీరు మాత్రమే.

**మనసుకు ప్రశాంతత :** రోజా పూల నుండి వచ్చే సువాసనను ఆస్వాదించడం వల్ల మీకు శారీరకంగానే కాక మీ మనసుకు కూడా ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది. వేడి నీటిలో రోజా రేకులతో పాటు కొంత బాత్ సాల్ట్ని కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పద్ధతి ప్రకారం, మీరు గనుక పీల్చితే తప్పకుండా ఉపశమనం లభించి, చురుగ్గా మారుతారు.

**నాజూకుతనానికి :** రోజా రేకుల్లో ఉండే పదార్థాలు నాజూకుతనానికి బాగా ఉపయోగపడుతాయి. కొద్దిగా మెంతులు, రోజా రేకులు కలిపి చేసుకున్న పేస్టును తినడం లేదా రోజా రేకులతో కాచిన కషాయాన్ని తాగినా మీరు సన్నబడతారు. అంతేకాక రోజా రేకులు జీవక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు సన్నబడే అవకాశముంటుంది.

# ఓటీపీలు చెప్పకపోయినా.. మీ బ్యాంకు ఖాతా హ్యాక్.. అర్జెంటుగా ఈ టిప్స్ తెలుసుకోకపోతే డేంజర్..

సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు అకౌంట్లో డబ్బు కొట్టేయడానికి సరికొత్త మార్గాలు వెతుక్కుంటు న్నారు. ఇప్పుడు వాళ్లకు మీ మనీ కాజేయడానికి మీ మొబైల్కు వచ్చే ఓటీపీలు, ఏటీఎం పిన్లు కూడా అవసరం లేదు. ఇటీవల కాలంలో ఈ కేటుగాళ్లు మీకు బ్యాంకుల నుంచి వచ్చినట్లుగా నకిలీ మెసేజ్లు పంపిస్తున్నారు. మీరు పొరపాటున ఆ లింకులపై క్లిక్ చేశారో అంతే సంగతులు, మీ ఖాతాలోని డబ్బు క్షణాల్లో మాయం అవుతుంది.ఆమెకు మీరు ఒక బహుమతి గెలుచుకున్నారని మెసేజ్ వచ్చింది. కానీ ఆ మెసేజ్లో ఉన్న ఒక చిన్న తప్పును ఆమె గమనించింది. అనుమానం రావడంతో ఆ మోసం నుంచి ఆమె తప్పించుకోగలిగింది. కానీ అందరికీ ఆమెలాంటి పరిశీలన ఓపిక తెలివి ఉండకపోవచ్చు. సురక్షితంగా ఉండాలంటే ఏం చేయాలి.. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా, మెసేజ్లు పంపినా చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ లాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ షేర్ చేసుకోవద్దు. అది ఎంత నమ్మకంగా అనిపించినా తొందరపడొద్దు. డిస్కౌంట్లు, వోచర్లు, క్యాష్ రివార్డులు అంటూ ఆఫర్లు ఇచ్చే లింకులపై అస్సలు క్లిక్ చేయవద్దు.అవి మిమ్మల్ని ట్రాప్ చేయడానికే అని గుర్తుంచుకోవాలి. యాప్స్ డౌన్లోడ్ చేసుకునేటప్పుడు నమ్మకమైన ప్లే స్టోర్ లేదా




యాప్ స్టోర్ వంటి వాటి నుంచే చేసుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ దొరికే యాప్స్ అస్సలు వద్దు. ఎందుకంటే ఆ యాప్లు మీ ఫోన్ కెమెరా, ఫొటో గ్యాలరీ వంటి వాటికి యాక్సెస్ తీసుకుంటాయి.వాటితో స్కామర్లు కేవైసీ మోసాలు చేస్తారు. ఒకవేళ మీకు ఏదైనా అనుమానాస్పదమైన ఫోన్ కాల్ వస్తే, వెంటనే స్పందించవద్దు. ముందు ఆ విషయాన్ని అధి కారిక మార్గాల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలి. అవసరమైతే వస్తే అధికారులకు ఫోన్ చేయాలి. అప్పుడే మోసాల బారిన పడకుండా సురక్షితం గా ఉండగలరు. కాల్ మెర్జింగ్ స్కామ్ ఈ ట్రిక్లో స్కామర్ మీకు ఫోన్ చేస్తాడు. తెలిసిన వ్యక్తిలా మాట్లాడుతూ ఏదో ఒక ఈవెంట్ కవర్ చేయమని అడుగుతాడు. మీరు మాట్లాడుతుండ గానే మరో నంబర్ నుంచి మీకు కాల్ వస్తుంది. అప్పుడు స్కామర్ రెండో కాల్ ఏదో వీఐపీ నుంచి అని నమ్మించి, రెండు కాల్స్ను మెర్జ్ చేయమని అడుగుతాడు. మీరు మెర్జ్ చేయగానే, హ్యాకర్ మీ మాటలు వింటూ ఉంటాడు. మీరు బ్యాంకు నుంచి గానీ, వాట్సాప్, ఫేస్బుక్ వంటి యాప్ల నుంచి గానీ వచ్చే ఓటీపీలను చెప్పేస్తే అవి వాళ్లకు తెలిసిపోతాయి. అంతే, మీ అకౌంట్లు హ్యాక్ చేసి డబ్బు కొట్టేస్తారు. మీ ఫ్రెండ్కి ఫ్రెండ్ని అని కూడా చెప్తారు జాగ్రత్త. మాల్వేర్ స్కామ్ హ్యాకర్లు ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్లో, రిమోట్ యాక్సెస్ ట్రోజన్లు )లో మాల్వేర్ను దాచిపెడతారు. ఈ మాల్వేర్తో స్కామర్లు మీ ఫోన్ను మీకు తెలియకుండానే కంట్రోల్ చేయగలరు. ఉదాహరణకు, గతేడాది మే 21న హసన్ సబ్-డివిజన్కు చెందిన ఒక డీఎస్పీ ఏకంగా రూ.15.98 లక్షలు పోగొట్టుకున్నారు. ఆయన ఒక నేషనలైజ్డ్ బ్యాంకు నుంచి వచ్చినట్లుగా ఉన్న మెసేజ్లోని లింక్ ద్వారా ఒక యాప్ ఇన్స్టాల్ చేసుకు న్నారు. ఆ లింక్లో మాల్వేర్ ఉండటంతో, హ్యాకర్లు ఆయన ఫోన్లోకి ఈజీగా ఎంటర్ అయిపోయారు.

# స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !



స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాంలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా÷– జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ఢోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ ప్రక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె ఆముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ ఆముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. ఇవన్నీ ఎలా ఉన్నా పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో

# టాయ్‌లెట్ పేపర్ కన్నా నీచంగా వాడేసారు

**అనవసర యుద్ధాల్లోకి మమ్మలను లాగారు**

**అఫ్ఘాన్ వ్యతిరేక యుద్ధంలో పాల్గొనడంతో తీరని నష్టం**

**అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించి పాక్ రక్షణ మంత్రి**



**ఇస్లామాబాద్,ఫిబ్రవరి11:** ఒక దేశానికి ఇంత కంటే అవమానం ఏముంటుందీ.. ప్రతి దానికీ అడుక్కోవటం మొదలైతే ఇంత కన్నా విలువ ఎవరిస్తారు.. పక్క దేశంపై ఏడుపులు, పెడబొబ్బలు.. దాడులు.. కుట్రలు, విధ్వంసంతో నిత్యం హింసతో బతికే దేశానికి ఇంత కంటే గౌరవం ఎవరిస్తారు.. ఇవన్నీ మన పక్కనే ఉన్న పాకిస్తాన్ దేశం గురించే.. పాకిస్తాన్ దేశాన్ని టాయిలెట్ పేపర్ కంటే నీచంగా.. నీచాతి నీచంగా చూస్తున్నారని స్వయానా రక్షణమంత్రి వాపోయారు. స్వయంగా పాక్ పార్లమెంట్‌లో ఏడుస్తూ చెప్పిన మాటలు.. పాకిస్తాన్ దేశం గౌరవం అమెరికా దగ్గర ఎలా ఉంది అంటే.. టాయిలెట్ పేపర్.. టిష్యూ పేపర్ కంటే నీచంగా ఉందంటూ ఆయన మాట్లాడిన మాటలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్ ఖవాజా ఆ దేశ పార్లమెంట్ సాక్షిగా షాకింగ్ కామెంట్స్ చేశారు. అమెరికా తన సొంత ప్రయోజనాల కోసం పాకిస్తాన్‌ను టాయిలెట్ పేపర్ కంటే దారుణంగా వాడుకుని వదిలేసిందని వాపోయారు. అమెరికాతో సత్సంబంధాలు పాకిస్తాన్‌ను బలహీనపరిచి అస్థిరంగా మార్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1999 తర్వాత అమెరికాతో కలిసి పనిచేయాలని పాకిస్తాన్ తీసుకున్న నిర్ణయం దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. పాకిస్తాన్ ఎప్పుడూ తమకు సంబంధం లేని యుద్ధాల్లోకి లాగబడిం దని ఆయన బహిరంగంగా అంగీకరించారు. అమెరికా తన రాజకీయ ప్రాధాన్యాలు, అవసరాలు, వ్యూహాత్మక ప్రయోజనాల కోసం తమ దేశాన్ని వాడుకొందని అన్నారు. తర్వాత తమను టాయిలెట్ పేపర్ కంటే ఘోరంగా తీసిపారేసిందన్నారు. అఫ్గానిస్థాన్ విషయంలో 1999 తర్వాత అమెరికాతో చేతులు కలపడం తాము చేసిన పెద్ద తప్పిదమని అన్నారు. దీనివల్ల దేశం చాలా నష్టపోయిందని.. దాని పర్యవసానాలను ఇప్పటికీ అనుభవిస్తోందని వాపోయారు.1999లో అప్పటి పాక్ సైన్యాధిపతి జనరల్ పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని సైన్యం.. ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేసి అధికారాన్ని చేజిక్కించు కుందని ఆసిఫ్ ఖవాజా అన్నారు. 2001 తర్వాత అమెరికా మద్దతుతో ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి తాలిబన్లకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అయితే, తాలిబన్లు తిరిగి తమపై హింసకు పాల్పడ్డారన్నారు. తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అగ్రరాజ్యం తమకు ఎటువంటి సహాయం చేయలేదని ఆరోపించారు. ఆఫ్ఘాన్‌పై అమెరికా చేసిన యుద్ధానికి పాక్ మద్దతు ఇవ్వడం ద్వారా తాలిబన్లకు పాకిస్తాన్ వ్యతిరేకంగా మారిందని ఒప్పుకున్నారు. అమెరికా చివరికి ఈ ప్రాంతం నుండి వైదొలగడంతో పాకిస్తాన్ దీర్ఘకాలిక హింస, తీవ్రవా దం, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందని అన్నా రు. అమెరికాను సంతృప్తి పరచడానికే పాక్ మాజీ సైనిక పాలకులు జియా–ఉల్–హక్, పర్వేజ్ ముషారఫ్ ఆఫ్ఘని స్తాన్ యుద్ధంలో చేరారని పేర్కొన్నారు. మనం ఎదుర్కొ న్న నష్టాలను ఎప్పటికీ భర్తీ చేయలేమని.. పాకిస్తాన్ చేసిన తప్పులను తిరిగి మార్చలేనివి అని అన్నారు. ఇటీవల అమెరికాతో పాక్ చెట్టాపట్టా లేసుకుని తిరుగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు వ్యతిరేకంగా పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్ ఖవాజా బహి రంగంగా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ

**● 500 మంది నుంచి 270 కోట్లు వసూళ్లు ● ఎనిమిదేళ్లయినా అతీగతీ లేని ప్రాజెక్టు ● ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు**



**హైదరాబాద్,ఫిబ్రవరి11:** ఊద రగొట్టే ప్రకటనలు ఇస్తారు. అతి తక్కువ ధరకే ప్లాట్స్ ఇస్తామంటూ ఊరిస్తారు. తీరా చూస్తే.. డబ్బులు కట్టించుకుని ఏళ్లకు ఏళ్లు.. వారి చుట్టూ తిప్పించుకుంటారు. డబ్బులు చేతిలో పడ్డాక.. ఉసూరమనిపిస్తారు. అంతా రియల్ మాయాజాలం. ఆ రియల్ మాయకు అమాయకులైన జనం మోసపో తున్నారు. హైదరాబాద్‌లో ఇలాంటి రియల్ మోసాలు చాలా జరుగుతున్నాయి. తాజాగా అలాంటి చీటింగ్ గ్యాంగ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లిలో వైట్ వాటర్ పేరుతో ప్లాట్స్ అమ్ముతున్నామని ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 500 మంది నుంచి 270 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పదేళ్ల నుంచి ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వైట్ వాటర్ కన్స్ట్రక్షన్ యజమాని అజయ్‌తో పాటు పలువురుపై కేసుల నమోదు చేసి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు మూసాపేట పవర్ నగర్ కాలనీకి చెందిన భోగాడి సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేశారు పోలీసులు. ఐతే ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. వైట్ వాటర్స్ యాజమాన్యానికి ఎ÷–లాట్ కొనుగోలు కోసం ఫిర్యాదుదారు సుజాత సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించారు. కానీ ఆమె తీసుకున్న ఎ÷–లాట్‌ను బ్యాంకులో తనఖా పెట్టినట్లు ఆమెకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మరోవైపు వైట్ వాటర్స్ యాజమాన్యం.. ఎ÷–లాట్ల కొనుగోలుదారులకు ఎ÷–లాట్లను స్వాధీనం చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే డబ్బు చెల్లించి పదేళ్లు గడిచిపోయిందని బాధితులు చెబుతున్నారు. పైగా ధరలు పెంచడం, ఒకే ప్లాట్‌ను పలుమార్లు అమ్మారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వైట్ వాటర్స్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిజానికి ఈ వైట్ వాటర్స్ ప్రాజెక్టు వెంచర్‌ను 2018లో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు కేవలం టవర్స్‌లో నిర్మాణం కొంతమేర పూర్తయింది. అ, ఆ టవర్ల బేస్‌మెంట్లు మాత్రమే పూర్తి చేశారు. ఇ, ఈ టవర్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. నమోదు గడువు ఇప్పటికే రెండుసార్లు పొడిగించగా.. ఈ ఏడాది జూన్‌లో అది కూడా ముగియనుందని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో డిసెంబర్ 2024, డిసెంబర్ 2025లో ఎ÷–లాట్లు హ్యాండ్ ఓవర్ చేస్తామని చెప్పి మోసం చేసినట్లు బాధితులు చెబుతున్నారు. వైట్ వాటర్స్ యజమాని అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లిస్తే అతి తక్కువ ధరకే ఎ÷–లాట్ ఇస్తామంటూ అందరిని నమ్మించాడు అజయ్. దీంతో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో వచ్చిన దీనిని ఆకర్షితులై చాలా మంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలకు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక్కడి పోలీసులకి ఇప్పటివరకు వందమంది కాంటాక్ట్ అయ్యారు. మరోవైపు పోలీస్ కేసు నుంచి తప్పించుకునేందుకు అజయ్ కొత్త నాటకానికి తెర తీసినట్టు బాధితులు చెబుతున్నారు. తమకు డబ్బులు ఇస్తామని చెప్పి నమ్మించి.. కొందరి చేత కేసులు విత్ డ్రా చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

**● భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్**

**హైదరాబాద్,ఫిబ్రవరి11:** మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఖీఆఅఒ) బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు .హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసి అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. మొత్తం గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధిలో, 14 మండలాలు, 46 గ్రామాల్లో మూసీ అభివృద్ధి జరగనుంది.



## దివంగత పండిట్ దీన్ దయాళ్ ముఖర్జీ కి ఘన నివాళి



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి11,సమర్పణ దివాస్ 1952 లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీన్ దయాళ్ ముఖర్జీ కలిసి భారతీయ జన సంఘ్ ను ఏర్పాటు చేశారు. ఆయన వర్ధంతి సందర్భంగా అతని నిస్వార్థ సేవలను స్మరిస్తూ భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలు బుధవారం సాయంత్రం 6 గంటలకు పేర్ల విశ్వేశ్వర రావు ఇంటి వద్ద దీన్ దయాళ్ జీ సమర్పణ దివాస్ కార్యక్రమం జరిగింది.పార్వతీపురం మన్యం జిల్లా జనరల్ సెక్రటరీ జి.భానోజీ రావు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ పేర్ల విశ్వేశ్వరరావు,మన్యం జిల్లా ఎస్టీ మోర్చా ప్రెసిడెంట్ డాక్టర్ వి.హేమానాయక్,సాలూరు పట్టణ వైస్ ప్రెసిడెంట్ బుడ్డెపు అప్పలరాజు,సాలూరు పట్టణ సెక్రటరీ సముద్రాల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట: 11 ఫిబ్రవరి వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం, గురిజాల గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు గోడిశాల శ్రీనివాస్ గౌడ్ రోజువారి వృత్తిలో భాగంగా తాడు చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలు జారీ క్రిందికిపడడం వల్ల రెండు కాళ్లకు,తలకు,నడుము భాగం తీవ్ర గాయలయినవి. వెంటనే ఇది గమనించిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు వరంగల్ జిల్లా లోని ఎంజిఎం హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ బుధవారం పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం నుండి ఎక్సిగ్రేషియా, బీసీ కార్పొరేషన్ నుండి వచ్చే హాస్పిటల్ ఖర్చులు శ్రీనివాస్ గౌడ్ కు వచ్చే విధంగా చేసి మిమ్ములను ఆదుకుంటామని భరోసా ధైర్యం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చింత రాజు గౌడ్, గోడిశాల సంపత్ గౌడ్, గోడిశాల సతీష్ గౌడ్, వేముల విజయ్ గౌడ్, మర్ద సతీష్ గౌడ్, గోడిశాల రాంబాబు గౌడ్, కక్కెర్ల సూరయ్య గౌడ్, గోడిశాల అశోక్ గౌడ్, గాదెగోని శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరికి కొత్త ఆదాయ మార్గాలు.. పట్టిందల్లా బంగారమే



ఫిబ్రవరి 11, 2026 బుధవారం. ఈ రోజు గ్రహాల సంచారం కొన్ని రాశులవారికి అనుకూలంగా, మరికొన్ని రాశులకు జాగ్రత్త అవసరమనే సూచనలు ఇస్తోంది. ఈ గ్రహ సంచారాల ప్రభావంతో కొన్ని రాశులకు శుభ ఫలితాలు, మరికొన్ని రాశులకు జాగ్రత్త అవసరమని జ్యోతిష్య పండితులు సూచిస్తునా న్రు. ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక వ్యవహారాలు, కుటుంబ జీవితం వంటి అంశాలపై గ్రహాల ప్రభావం ఎలా ఉందో తెలుసుకుందాం.మేష రాశిమేషరాశి జాతకులకు ఉద్యోగ రంగంలో పురోగతి కనిపిస్తుంది. అధికారుల సహకారం లభిస్తుంది.వీరికి ఆర్థిక లావాదేవీల్లో జాగ్రత్త అవసరం. కుటుంబంలో చిన్నపాటి విభేదాలు తలెత్తవచ్చు.వృషభ రాశివృషభ రాశి జాతకుల ఆదాయ మార్గాలు మెరుగుపడతాయి. వ్యాపారాల్లో లాభాలు అందుకుంటారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.మిథున రాశిమిథున రాశి వారికి మానసిక ఒత్తిడి తగ్గుతుంది. కొత్త అవకాశాలు లభించే సూచనలు ఉన్నాయి. విద్యార్థులకు మంచి ఫలితాలు అందుతాయి. అనవసర ఖర్చులు పెరగవచ్చు.కర్కాటక రాశికర్కాటక రాశి వారికి ఉద్యోగంలో మార్పులు అనుకూలంగా ఉంటాయి. కుటుంబ సభ్యులతో సమయం గడుపుతారు. ఆస్తి సంబంధిత వ్యవహారాల్లో నిర్ణయాలు ఆలస్యం కావచ్చు.

సింహ రాశిసింహరాశి జాతకులు నేడు ఆర్థిక లాభాలు పొందుతారు. ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. నేడు వీరికి వ్యాపార విస్తరణకు మంచి సమయం. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.కన్య రాశికన్యారాశి జాతకులకు పని ఒత్తిడి పెరుగుతుంది. సహోద్యోగులతో సంయమనం పాటించాలి. ఆర్థిక విషయాల్లో లాభనష్టాలు సమంగా ఉంటాయి. కుటుంబంలో శుభవార్త అందుతుంది.తుల రాశితులారాశి జాతకులకు స్నేహితుల సహకారం లభిస్తుంది. కొత్త ఒప్పందాలు లాభదాయకంగా మారుతాయి. దూర ప్రయాణాలు సూచిస్తున్నాయి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త.వృశ్చిక రాశివృశ్చిక రాశి జాతకులకు ఆర్థికంగా స్థిరత్వం ఏర్పడుతుంది. పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. ఆలోచనల్లో స్పష్టత అవసరం ధనుస్సు రాశిధనుస్సు రాశి జాతకులకు విద్య, ఉద్యోగ రంగాల్లో శుభ ఫలితాలు కనిపిస్తాయి. కుటుంబంలో ఆనందకర వాతావరణం నెలకొంటుంది. పెట ్టబడుల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి .మకర రాశిమకరరాశి వారికి కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది. వ్యాపారాల్లో నూతన మార్గాలు తెరుచుకుంటాయి.నేడు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. వాహన ప్రయాణాల్లో జాగ్రత్త.కుంభ రాశినేడు కుంభరాశి జాతకుల ఆదాయం పెరుగుతుంది. సృజనాత్మక పనుల్లో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యులతో విభేదాలు పరిష్కారమ వుతాయి. శుభకార్యాలకు అనుకూల సమయం.మీన రాశిమీనరాశి జాతకులకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఉద్యోగంలో కొత్త బాధ్యతలు చేపడతారు. ఆర్థికంగా మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.ఈ సమాచారం జ్యోతిష్య నిపుణులు మరియు ఇంటర్నెట్ లో లభించిన సమాచారం ఆధారంగా రూపొందించబడింది. శీఅవఅఅఎఖు దీనిని ధ్రువీకరించలేదు.

## డి.పి.ఎల్,డబ్బా ప్రీమియర్ లీగ్ లోగోను ఆవిష్కరించిన

● డబ్బా సర్పంచ్ సంతోష్ డోంగ్రి

కొమరంబీమ్ఆసిఫాబాద్:ఫిబ్రవరి 11, : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామంలో వచ్చే నెలలో నిర్వహించబోయే డి.పి.ఎల్ డబ్బా ప్రీమియర్ లీగ్ లోగోను డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రి లోగోను డి.పి.ఎల్ యాజమాన్యులతో కలిసి ఆవిష్కరించారు.

తదనంతరం అధికారికంగా రిజిస్ట్రేషన్ చేసుకోగలరనీ క్రీడాకారులకు సూచించారు పది రోజుల పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందనీ డబ్బా, ఆడెపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న క్రీడాకారులు, డబ్బా, ఆడెపల్లి గ్రామపంచాయతీల పరిధిలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోగలరనీ సూచించారు.

ఈ కార్యక్రమంలో డి.పి.ఎల్ ఫ్రాంచైజీల యాజమన్యులు బుర్ర మహేందర్ గౌడ్,కుమురం అరుణ్ కుమార్,అతికం రాజేశ్వర్ గౌడ్, జై భీం బ్లూ టైగర్స్ తరుపున సుబ్బారావు టైటాన్స్ జట్టు తరుపున అంగోళ్ళ చిలుకయ్య,పుప్పాల శ్రీనివాస్, డిపిఎల్ ఆర్గనైజేషన్ సభ్యులు జూమిడే పవన్ కుమార్, కుర్మిల్లా కళ్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## వ్యాపారులు చట్టబద్ధ నిబంధనలను కచ్చితంగా పాటించాలి

- కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి









సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 11, (పీపుల్స్ న్యూస్ ) : వ్యాపారులు చట్టబద్ధ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం షాపులు, వ్యాపార సముదాయ యజమానులతో కేపీహెచ్ బీ పోలీసుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దుకాణాల వద్ద అక్రమ కార్యకలాపాలు, జూదానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపులు, వ్యాపార సముదాయాల యాజమాన్యాలు తప్పనిసరిగా జీహెచ్‌ఎంసీ అనుమతి, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ నమోదు, లేబర్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అనుమతించిన వేళల్లోనే వ్యాపారాలను నిర్వహించుకోవాలన్నారు. సమయపరిమితులు పాటించాలన్నారు. ప్రజా భద్రత దృష్ట్యా ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలను కవర్ చేసేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపార అవసరాల కోసం ఫుట్‌పాత్‌లు, రహదారులలను ఇష్టానుసారంగా ఆక్రమించరాదన్నారు. నిబంధనలు పాటించని షాపుల లైసెన్సుల రద్దుకు సంబంధిత శాఖలకు లేఖలు రాస్తామని ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుకాణాలు, వ్యాపార సముదాయ యజమానులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి రోజు గ్రహాల అద్భుత సంయోగం.. పరమేశ్వరుడి అనుగ్రహంతో సంపద పెరిగే రాశులు వీరే



మహా శివరాత్రి అంటేనే అద్భుత పర్వదినం. ప్రపంచ మానవాళి, సమస్త జీవకోటికి తల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరుగుతుంది. అర్ధరాత్రి సమయంలో లింగోద్భవం ఉంటుంది. అటువంటి పండగ రోజు మూడు ప్రధానమైన గ్రహాలు సంచారం చేస్తున్నాయి. కుజుడు, చంద్రుడు, బుధుడు తమ స్థానాలను మారు స్తాయి. బుధుడు పూర్వాభాద్ర నక్షత్రంలోకి, చంద్రుడు ధనిష్ట నక్షత్రంలోకి, కుజుడు కూడా ఇదే నక్షత్రంలోకి సంచారం చేస్తారు. ఈ ప్రభావం వల్ల ఆర్థికంగా కలిసివచ్చే రాశుల వివరాలను తెలుసుకుందాం.ధనస్సు రాశివ్యా పారాలు లాభసాటిగా మారతాయి. అప్పుల బాధ నుంచి బయటపడతారు. ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతులున్నాయి. బంగారంతోపాటు వెండి కూడా కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఉద్యోగస్థులకు కొత్త బాధ్యతలు అందుతాయి.మకర రాశి నిలిచిపోయిన పనులన్నీ వేగంగా పూర్తవుతాయి. వ్యాపారాలను విస్తరిస్తారు. కొత్త వ్యాపారాల ప్రారంభానికి ఇది మంచి తరుణం. అలాగే పురోగతి కూడా ఉంటుంది. న్యాయ సంబంధిత కేసుల్లో కోర్టుల నుంచి అనుకూలంగా తీర్పులు వస్తాయి. ఆస్తికి సంబంధించిన సమస్యలన్నీ పరిష్కారమవుతాయి.మేష రాశిపెట్టుబడులు పెట్టడంవల్ల జీవితంలో బాగా కలిసివస్తుంది. వీరికి ఆకస్మికంగా ధనలాభం ఉంది. ఆర్థికంగా గతంలోకంటే ఇప్పుడు బలవంతులవుతారు. కుటుంబ వాతావరణం చాలా బాగుంటుంది. అందరి నుంచి మద్దతు లభిస్తుంది. ఏ పనిలోనైనా విజయాన్ని అందుకుంటారు. వ్యాపారస్తులకు చాలా బాగుంది. కొంతకాలంగా వేధిస్తున్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి.మిథున రాశివీరి అదృష్టం విపరీతంగా పెరుగుతుంది. గతంలో మొదలై నిలిచిపోయిన పెండింగ్ పనులన్నీ ఈ సమయంలో చాలా సులువుగా పూర్తవుతాయి. జీవితంలో అనుకున్నది సాధిస్తారు. అంతేకాకుండా సమస్యలన్నీ చాలా సింపుల్ గా, మీకు తెలియకుండానే పరిష్కారమవుతాయి. ఈ రాశివారికి సంపాదన విపరీతంగా పెరుగుతుంది. పెద్దల నుంచి ఆస్తి కలిసివస్తుంది.

## నేటినుండి శతభిషా నక్షత్రంలో శుక్ర సంచారం.. వీరి పంట పండుతుంది






వేద జ్యోతిష్య శాస్త్రంలో నవగ్రహాలు ఒక రాశి నుంచి మరొక రాశిలోకి, నక్షత్రాలలోకి సంచారం చేస్తూ ఉంటాయి. నిర్దిష్ట కాలమానం ప్రకారం సంచారం చేసే గ్రహాలు అన్ని రాశుల వారి జీవితాలపైన ప్రభావాన్ని చూపిస్తాయి. నవగ్రహాలలో సంపదలకు, ప్రేమకు, విలాసాలకు అధిపతిగా శుక్రుడిని భావిస్తారు.శుక్ర సంచారంతో లబ్ది పొందే రాశులుఅటువంటి శుక్రుడు కొన్ని రాశులవారికి అదృష్టాన్ని ఇస్తాడు. ముఖ్యంగా శుక్రుడు ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 8 గంటల 56 నిమిషాలకు ధనిష్ట నక్షత్రం నుంచి నిష్క్రమించి, శతభిషా నక్షత్రంలోకి ప్రవేశిస్తాడు. ఇదే నక్షత్రంలో శుక్రుడు ఫిబ్రవరి 22వ తేదీ వరకు సంచారం చేయనున్నాడు. శుక్ర సంచారంతో అదృష్టాన్ని పొందే ఆ రాశులేమిటో తెలుసుకుందాం.వృషభ రాశివృషభ రాశి వారికి శుక్రుడి నక్షత్ర మార్పు అనేక ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఈ సమయంలో వృషభ రాశి వారికి వ్యక్తిగత జీవితం సంతోషంగా ఉంటుంది. సమాజంలో గౌరవ లభిస్తుంది. వృషభ రాశి వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. అవివాహితులకు మంచి వివాహ సంబంధాలు వస్తాయి. ఉద్యోగుల కెరీర్ పరంగా మంచి విజయాలను సాధిస్తారు. కుటుంబ వాతావరణం ఆహ్లాదంగా ఉంటుంది. వ్యాపారులు మంచి లాభాలను పొందుతారు.మిథున రాశిశుక్రుడి నక్షత్ర మార్పు మిథున రాశి జాతకులకు ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఈ సమయంలో మిథున రాశి వారు కుటుంబంతో సంతోషంగా ఉంటారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ప్రేమ జీవితంలో విజయాలను సాధిస్తారు. కుటుంబంతో సంబంధాలు స్నేహపూర్వకంగా ఉంటాయి. వర్తక వ్యాపారాలు చేసే వారికి అనేక లాభాలు వస్తాయి. ఈ సమయంలో మీరు చేసే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు.తులా రాశిశుక్రుడి నక్షత్ర మార్పు తులా రాశి జాతకులకు సానుకూల ఫలితాలను ఇస్తుంది. ఈ సమయంలో తులా రాశి వారు ఉద్యోగం గురించి శుభవార్తలు వింటారు. ఆదాయంలో గణనీయమైన మార్పులు వస్తాయి. కుటుంబ జీవితం సంతోషంగా ఉంటుంది. వర్తక వ్యాపారాలు చేసేవారికి మంచి ఫలితాలు వస్తాయి. కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయాన్ని గడుపుతారు. మీకు మానసిక ప్రశాంతత లభిస్తుంది.కుంభరాశిశుక్రుడి నక్షత్ర మార్పు కుంభ రాశి వారికి అన్ని విధాల శుభ ఫలితాలను ఇస్తుంది. శతభిష నక్షత్రంలో శుక్రుడి సంచారం కారణంగా వీరికి కెరీర్ పరంగా పురోగతి లభిస్తుంది. కుంభ రాశి వారిలో నాయకత్వ నైపుణ్యాలు మెరుగుపడతాయి. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. జీవిత భాగస్వామితో విభేదాలు తొలగిపోతాయి. కుంభరాశి వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# పరిగి మున్సిపల్ లో ఉద్రిక్తత

**– కాంగ్రెస్ – బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం**





**పరిగి ఫిబ్రవరి 12 :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు జోక్యంతో సర్దిమనిగిన ఉద్రిక్తత వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్లో చోటుచేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 13, 15, 18, వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల దగ్గర కాంగ్రెస్ నాయకులు బోగాస్ ఓట్లు వేయిస్తున్నారని ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కొందరు కాంగ్రెస్ నాయకులు బయటి వారితో దొంగ ఓట్లు వేయిస్తున్నారని దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని నిరసన చేపట్టారు. మేము దొంగ ఒట్లు వేయించడం లేదు రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ద్వారా నిబంధన ప్రకారం ఓటు వేయిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. దీంతో ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. 18వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలో ఓ ఏజెంట్ మర్మంగాలపై కాలితో తన్నిన ఓ ఇండిపెండెంట్ అభ్యర్థి, కుప్పకూలి కింద పడిపోయిన ఏజెంటును చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఇరువర్గాల నాయకులకు సర్ది చెప్పి పోలీంగ్ కేంద్రాల నుండి పంపించేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల దగ్గర పోలీసులు బందోబస్తు పెంచి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేటట్టు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.

**– పోలీసులతో మాజీ ఎమ్మెల్యే వాగ్వాదం**

పోలీసులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మళ్లీమళ్లీ పోలింగ్ బూతుల్లోకి వదులుతూ.. ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను వెళ్ళనివ్వడం లేదు అడ్డుకుంటున్నారన్న విషయం తెలుసుకున్న పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభలు కుప్పుల మహేష్ రెడ్డి, వెంటనే పోలింగ్ కేంద్రం దగ్గరికి వెళ్లి పోలీసులతో వాగ్వార్ధానికి దిగారు పోలింగ్ ప్రారంభమైనప్పటినుండి కాంగ్రెస్ అభ్యర్థులు మళ్లీ మళ్లీ పోలింగ్ కేంద్రల దగ్గరికి వెళుతూ దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థులను వదిలి పెడుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను అడ్డుకుంటున్నారు. ఎంతవరకు కరెక్ట్ అని పోలీసులపై మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు దొంగ ఓట్లు వేయించుకుంటూ ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే మాత్రం బీఆర్ఎస్ పై ఆరోపణలు సిగ్గుచేటు అన్నారు. దొంగ వేట్లు వేయించేది కాంగ్రెస్ నాయకులు బదనం చేసేది బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన మండిపడ్డారు.

**– వికారాబాద్ జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్**

వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. పలుచోట్లచిన్నపాటి ఉత్రికతలు చోటు చేసుకున్నప్పటికీ ఓటర్లందరూ వారి వారి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.

## వెంకిర్యాలగ్రామంలో మద్యం నిషేధం



**కొందుర్గు ఫిబ్రవరి 12 :** గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ మోత్కూరి యాదమ్మ జంగయ్య ఆధ్వర్యంలో ప్రజలందరికీ మద్యం సేవించడం వల్ల జరిగే నష్టాల పట్ల అవగాహన కల్పించి రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో శాశ్వత మద్యపాన నిషేధం పూర్తి స్థాయిలో అమలుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ నాయక్ వార్డు సభ్యులు లక్షమ్మ యాదయ్య నరేష్ రవి యాదమ్మ అరుణ చందర్ నాయక్ మాజీ సర్పంచ్ గోవిందు వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ చెక్కల రమేష్ మల్లేష్ గౌడ్ లింగం గౌడ్ చెక్కల చందు లక్ష్మణ్ నాయక్ శంకర్ వెంకటేష్ బాలు గోపాల్ నాయక్ యాదోజి రాజు హరిగౌడ్ రమేష్ శ్రీనివాస్ గౌడ్ వేణు నర్సింలు శ్రీశైలం యాదయ్య మల్లయ్య అంజయ్య శివ రఘువీర్ మహేందర్ వెంకట్ నాయక్ శేఖర్ కుమార్ యాదగిరి వడ్ల విష్ణు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మురుగుతో విద్యార్థులకు తప్పని పాట్లు

**– దుర్వాసనతో భోజనం చేయలేని పరిస్థితి**

**– దోమలు, ఈగలతో రోగాల బారిన పడుతున్న విద్యార్థులు**

**– ప్రహరీ నిర్మించి మురుగు కాల్వ నిర్మించడం మరిచిన అధికారులు**

**– జిల్లా అధికారులు దృష్టి సారించాలంటున్న విద్యార్థులు**







**పరిగి ఫిబ్రవరి 12 :** డ్రైనేజీ .. కాల్వలు లేక దుర్వాసన ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినపట్టించుకోని అధికారులు, ఆహ్లాదకర వాతావరణంలో విద్యనభ్యసించాల్సిన విద్యార్థులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు, ఈగలతో రోగాల బారిన పడుతున్నారు. ప్రహరీ నిర్మించినప్పటికీ ఇంతవరకు మురుగు కాల్వ నిర్మించలేదు. దీంతో మురుగంతా అక్కడే నిల్వ ఉండ డంతో ఇబ్బందులుకు గురవుతున్నామని వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ మున్సిపల్ పరిధిలోని తుంకుల గడ్డ ( విద్యార ణ్యపూర్ ) ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహ విద్యార్థులు, ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. కిచెన్, డైనింగ్, హాల్ పక్కనే మురుగు కాలువ ఉండడంతో మధ్యలో నుండి పరిగి వెళ్లే రోడ్డు పక్కల ఉన్నటువంటి కాలనీ ప్రజలు వారి ఇండ్లలో వాడిన నీరంతా ఈ హాస్టల్ ప్రహరీ వద్దకి చేరి నిలిచి ఉండడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. దీంతో డైనింగ్ హాల్ లో కూర్చొని తినలేని పరిస్థితి నెలకొంది అంటూ విద్యార్థులు వాపోతున్నారు. మురుగునీరు మొత్తం వసతిగృహం వెనకాలే నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుంది. చీకటి పడిందంటే దోమల బెడదతో హోంవర్క్ చేయలేకపోతున్నామంటూ విద్యా ర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– అనేకసార్లు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేదు – హాస్టల్ వార్డెన్**

ఇట్టి సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మురుగు నీరు అంతా సాఫీగా వెళ్లడానికి మోరి నిర్మిస్తామని చెప్పారు ఇప్పటివరకు పనులు చేయడం లేదని హాస్టల్ వార్డెన్ తెలిపారు. అంతేకాకుండా హాస్టల్ వార్డెన్ విద్యార్థుల ఇబ్బందులు చూడలేక ఆ దుర్వాసన భరించలేక మురుగనీరు నిల్వ ఉండకుండా అండర్ డ్రైనేజీ లేదా మోరి నిర్మించి శ్వాసిత పరిష్కారం చేపట్టాలని పరిగి మున్సిపల్ కమిషనర్ కు అనేక సార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఇటు వైపు వచ్చి చూసిన దాఖలు లేవంటూ వారు తెలిపారు. జిల్లా అధికారులు దృష్టి సారించాలని వార్డెన్ కోరారు.

**– మురుగు కాల్వ నిర్మించాలి**

వసతి గృహం వెనకాల మురుగునీరు నిల్వ ఉండకుండా మురుగు అందరూ డ్రైనేజీ లేదా మోరి నిర్మించాలి. ఆ చుట్టుపక్కల ఇండ్లలో వాడిన నీరంతా హాస్టల్ ప్రహరీ వద్ద నిలిచి ఉండడంతో దుర్వాసన వస్తున్నది. భోజనం చేసేటప్పుడు దుర్వాసన, ఈగలు, దోమలతో ఇబ్బందులు పడుతున్నామంటూ విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయంపై జిల్లా ఉన్నత అధికారులు, దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని హాస్టల్ వార్డెన్ సిబ్బంది. విద్యార్థులు, వేడుకుంటున్నారు.

## శక్తిమంతమైన ఫాల్గుణ అమావాస్య: చేయాల్సిన పనులు



హిందూ క్యాలెండర్‌లో అమావాస్యకు ఎంతో విశేషమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది. పిత్రు దేవతలకు సంబంధించిన పూజలు, శ్రాద్ధ కర్మలు చేయడానికి ఇది ఒక పవిత్ర దినంగా పరిగణిస్తారు. ఫాల్గుణ మాసంలో వచ్చే శక్తిమంతమైన అమావాస్య ఇది. ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీ మంగళవారం నాడు వస్తుంది. ఈ పవిత్ర దినాన్ని దర్శ అమావాస్య అని కూడా పిలుస్తారు. ఇది ఫాల్గుణ మాసంలోని కృష్ణ పక్షం ముగింపును స్పష్టంగా సూచిస్తుంది. దేశవ్యాప్తంగా భక్తులు పిత్రు దేవతల ఆత్మ శాంతికోసం దానధర్మాలు చేస్తూ, ప్రత్యేక పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. పూజలు, ఆచారాలు సమర్థవ ంతంగా నిర్వహించడానికి తిథి సమయాలు ఖచ్చితంగా తెలుసుకోవడం అవసరం. దృక్ పంచాంగ్ ప్రకారం ఫాల్గుణ అమావాస్య తిథి ఈ నెల 16వ తేదీన సాయంత్రం 5:34 నిమిషాలకు ప్రారంభమౌతుంది. 17వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు ముగుస్తుంది. తిథి మంగళవారం సూర్యోదయం వేళ ఉన్నందున, ప్రధాన పూజలు, ఇతర కార్యక్రమాలు ఫిబ్రవరి 17న నిర్వహిస్తారు. బ్రహ్మ ముహూర్తం తెల్లవారుజామున 5:16 నుండి 6:07 వరకు, అమృత కాలం ఉదయం 10:39 నుండి మధ్యాహ్నం 12:17 వరకు ఉంటుంది. విజయ ముహూర్తం మధ్యాహ్నం 2:28 నుండి 3:13 వరకు, గోధూళి ముహూర్తం సాయంత్రం 6:10 నుండి 6:36 వరకు వర్తిస్తాయి. హిందూ ధర్మం ప్రకారం, పూర్వీకులను ప్రసన్నం చేసుకోవడానికి శ్రాద్ధ కర్మల కోసం ఈ రోజు ప్రత్యేకంగా భావిస్తారు. నీరు, నువ్వులతో తర్పణాలు ఇవ్వడం ద్వారా మరణించిన వారికి శాంతి లభిస్తుంది. పూర్వీకుల ఆశీర్వాద బలం కుటుంబానికి లభిస్తుందని నమ్ముతారు. పిత్రు దేవతలను పూజించడమే కాకుండా, కాలసర్ప దోష పూజ చేయడానికి కూడా అమావాస్య శుభప్రదమైనదిగా పరిగణిస్తారు. జ్యోతిష్యపరంగా ఈ దోషంతో బాధపడే భక్తులు దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించుకోవడానికి ఈ రోజున నివారణ పూజలు చేయాలని పండితులు సూచిస్తారు. అమావాస్య ఏ రోజున వస్తుంది అనే దానిపై దాని ప్రాముఖ్యత మారుతుంది. ఉదాహరణకు, సోమవారం నాడు వచ్చే అమావాస్యను 'సోమవతి అమావాస్య' అని, శనివారం నాడు వచ్చే అమావాస్యను 'శని అమావాస్య' అని పిలుస్తారు.


2026 ఫాల్గుణ అమావాస్య మంగళవారం నాడు వస్తుంది. దీన్ని దర్శ అమావాస్యగా దీనిని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈ పవిత్ర రోజున ఇంటిని, దేవుడి గదిని శుభ్రంగా ఉంచుకోవాలి. మాంసం, మద్యపానం, ఉల్లి, వెల్లుల్లి వంటి తామస ఆహారాలను త్యజించాలి. చెడు ఆలోచనలు, వాదోపవాదాలకు దూరంగా ఉండాలి. జుట్టు, గోళ్లు కత్తిరించడం, వివాహం, గృహప్రవేశం, ముండనం, నిశ్చితార్థం వంటి ఎటువంటి శుభకార్యాలను ఈ రోజున చేపట్టకూడదు. బ్రహ్మచర్యాన్ని పాటించడం, పెద్దలు, మహిళలను గౌరవించడం తప్పనిసరి. తులసి ఆకులను కోయడం కూడా మంచిది కాదు.

# ఖాళీ కడుపుతో కరివేపాకు పొడి తేనె కలిపి తీసుకుంటే చాలు



మన వంటకాల్లో కరివేపాకు ఒక ముఖ్యమైన భాగం. వాటి ఉపయోగం కేవలం రుచికి మాత్రమే పరిమితం కాదు. ఆయుర్వేదం, సంప్రదాయ వైద్యంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. కరివేపాకులో ఉండే అనేక రకాల మొక్కల ఆధారిత సమ్మేళనాలు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో, బరువు తగ్గడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడతాయి. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండిన కరివేపాకు మధుమేహం, ఇన్ఫెక్షన్ల నుండి జుట్టు రాలడం, అజీర్ణం వంటి అనేక రోగాలకు శక్తివంతమైన సహజ రోగ నివారణి. కరివేపాకు తక్కువ క్యాలరీలతో పాటు అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇది సమతుల్య ఆహారంలో ఒక విలువైన భాగం. ఓ 100 గ్రాముల కరివేపాకు సుమారుగా 830 మి.గ్రా.ల కాల్షియాన్ని అందిస్తుంది. ఇది ఎముకలు, దంతాల ఆరోగ్యానికి సహకరిస్తుంది. ఇందులో ఫాస్ఫరస్, మెగ్నీషియం ఉంటాయి. ఇవి బలమైన ఎముకలు, కండరాల పనితీరు, జీవక్రియ ప్రక్రియల నిర్వహణకు అవసరం. డైటరీ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. కరివేపాకును రోజూ ఎలా తీసుకోవాలి: పచ్చిగా, పరగడుపున నమలండి.. కరివేపాకు ప్రయోజనాలను పొందడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి ఉదయం లేవగానే 5-10 పచ్చి ఆకులను నమలడం. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, నిర్విషీకరణకు ఎంతగానో సహాయపడుతుంది. కరివేపాకు జ్యూస్‌కొన్ని పచ్చి కరివేపాకులను కొద్దిగా నీరు, నిమ్మరసం, తేనెతో కలిపి బ్లెండ్ చేయండి. ఇది శుద్ధీకరణ, జీవక్రియను పెంచే మార్నింగ్ టానిక్‌గా పనిచేస్తుంది. అదనపు ప్రయోజనాల కోసం మీరు పుదీనా లేదా దాల్చినచెక్కను కూడా చేర్చవచ్చు. హెర్బల్ టీ..తులసి, అల్లం, చిటికెడు దాల్చినచెక్కతో కరివేపాకులను మరిగించి రోగనిరోధక శక్తిని పెంచే టీ తయారుచేసుకుని ఉదయాన్నే గోరువెచ్చగా తీసుకోవచ్చు. ఇది- శ్వాసకోశ ఆరోగ్యం, జీర్ణక్రియ, అలసటను తక్షణమే నివారిస్తుంది. కరివేపాకు పొడిని ఆహారంలో లేదా ఔషధాలలో కరివేపాకును నీడలో ఆరబెట్టి, మెత్తని పొడిగా దంచండి. దీనిని చట్నీలు, మసాలా పొడులుగా భోజనంలో వినియోగించవచ్చు. టూత్ పౌడర్ గా కూడా వాడుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్ నోటిని పరిశుభ్రం చేస్తుంది. దంతాల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. పేగు కదలికలను మెరుగు పర్చుతుంది. ప్రతి రోజూ భోజనంలో..పప్పు, సాంబార్, తాలింపు లేదా వేపుడు కూరలలో కరివేపాకును చేర్చండి. వాటితో క్రమం తప్పకుండా వండటం రుచిని, పోషణను రెండింటినీ పెంచుతుంది. భోజన సమయంలో వీటిని పారవేయకుండా అలాగే నమిలి మింగడం వల్ల వాటి సారం మొత్తం శరీరానికి అందుతుంది. హెయిర్ డై ఆయిల్‌లో ఉపయోగించం డి: కరివేపాకులను కొబ్బరి నూనెలో ఆకులు క్రిస్పీగా మారే వరకు మరిగించండి. నూనెను చల్లార్చి, వడగట్టి, వారానికొకసారి స్కాల్ప్‌కు మసాజ్ చేయండి. ఇది చుండ్రు, జుట్టు రాలడం, తెల్లబడటాన్ని తగ్గిస్తుంది. కరివేపాకులను కడిగి, ఆరబెట్టి, గాలి చొరబడని డబ్బాలలో ఫ్రీజ్ చేయవచ్చు. దీనివల్ల వాటి రుచిని, పోషకాలు ఎక్కువకాలం పాటు ఉంటాయి. కరివేపాకు ప్రయోజనాల గురించి పాఠకులకు తెలియజేయడమే ఈ కథనం ఉద్దేశం. మరింత సమాచారం కోసం డైటీషియన్లను సంప్రదించవచ్చు.

## వాస్తు ప్రకారం ఇంట్లో ఎన్ని వాష్ బేసిన్లు ఉండాలి



వాస్తు బాగుంటే ఇంటి యజమాని బాగుంటారు. కుటుంబ సభ్యులు బాగుంటారు. ఆర్థిక ఇబ్బందులు రావు. అందరికీ ఆరోగ్యం బాగుంటుంది. సంతోషంగా జీవిస్తారు. అయినప్పటికీ కొన్ని కొన్నిసార్లు చికాకులు తలెత్తుతుంటాయి. వాటిని పరిష్కరించ ుకోవడానికి వాస్తు లోపాలేమైనా ఉన్నాయేమో చూపించుక ుందామని చాలామంది వాస్తు నిపుణుల దగ్గర కు పరుగెడుతుంటారు. అలాగే చాలావ ుంది ఇంట్లో వాష్ బేసిన్లు ఎన్ని పడితే అన్ని పెట్టిస్తుంటారు. అసలు ఇంట్లో వాష్ బేసిన్లు వాస్తు ప్రకారం ఎన్ని ఉండాలనే విషయా న్ని తెలుసుకుందాం. ఒక ఇంట్లో ఎన్ని వాష్ బేసిన్లు అయినా ఉండొచ్చు.

సరి సంఖ్య అని, బేసి సంఖ్య అని నియామాలేం లేవు. ఎన్ని ఉన్నా ఎటువంటి దోషం అంటదు. ప్రతి గదిలో కూడా వాష్ బేసిన్ పెట్టుకోవచ్చు. ఉత్తర దిక్కు, దక్షిణ దిక్కు గోడలకు పెట్టుకోవాలి. తూర్పు, పడమర గోడలకు పెట్టొద్దు. అలాగే ఆగ్నేయంలోకానీ, వాయువ్య ంలోకానీ పెట్టుకుంటే మంచిది. చాలామంది ముఖం కడుక్కుంటూ ఉమ్మేస్తు ంటారు .సూర్యుడు ఉండే తూర్పు, పడమర దిక్కులవైపు ఉమ్మి వేయకూడదు. ఉత్తరంలో ఉంటే ఆర్థిక లాభాలు కలుగుతాయి. తూర్పులో ఉంటే ఆరోగ్య సమస్యలుండవు. నైరుతి మూల పెట్టకూడదు. దీనివల్ల కష్టాలు, గొడవలు వస్తాయి. చాలామం ది డైనింగ్ టేబుల్ పక్కనే వాష్ బేసిన్ ఏర్పాటు చేసుకుంటారు. డైనింగ్ ఏరియాలో వాష్ బేసిన్ ఉత్తర లేదా తూర్పు గోడకు ఉండేలా చూసుకోవాలి. వాష్ బేసిన్, డైనింగ్ టేబుల్ ఒకే వరుసలో ఉండకుండా చూసుకోవడం మంచిది. వాష్ బేసిన్ కుళాయి నుండి నీరు నిరంతరం కారుతూ ఉండకూడదు. ఇలా నీరు వృథా కావడం వల్ల ఇంట్లోని ధనం అనవసరంగా ఖర్చవుతుందని వాస్తు చెబుతోంది. వాష్ బేసిన్ ఎప్పుడూ శుభ్రంగా ఉండాలి. మురికిగా ఉన్న బేసిన్ ప్రతికూల శక్తిని ఆకర్షిస్తుంది. వాష్ బేసిన్ పైన అద్దం ఏర్పాటు చేస్తే, అది ఉత్తరం లేదా తూర్పు గోడపై ఉండేలా చూసుకోండి.

అద్దం పగిలి ఉండకూడదు. వాష్ బేసిన్ తప్పుడు దిశలో ఉంటే..దాని కింద ఒక చిన్న ఇత్తడి పాత్రలో రాళ్ల ఉప్పు ఉంచడం ద్వారా వాస్తు దోష ప్రభావం కొంతవరకు తగ్గుతుంది.

# ఓట్స్ ను రోజూ తింటున్నారా.. అయితే, ఇది ఖచ్చితంగా తెలుసుకోవాల్సిందే..



ఓట్స్. ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలను అందిస్తాయి. ఓట్స్ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఓట్స్‌లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ బి కాంప్లెక్స్, మెగ్నీషియం, జింక్ వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరంలోని అనేక ప్రక్రియలకు అవసరం. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో సహకరిస్తుంది. అయితే, ఓట్స్ ను రోజు తీసుకోవటం మంచిదంటున్న నిపుణులు.. ఎలా తీసుకోవాలో సూచిస్తున్నారు. మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి.

ఇలా తీసుకుంటే మరింత ప్రయోజనకరంఓట్స్ లో మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడు తుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది .

# రెండో మ్యాచ్‌కు టీమిండియా సిద్ధం



**● టీమిండియా ముమ్మరంగా సాధన ● నేడు నమీబియాతో అమీతుమీ ● గ్రూప్-ఏలో ఢిల్లీ వేదికగా మ్యాచ్ ● సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి.. ● అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చే చాన్స్**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని ఘనంగా ప్రారంభించిన టీమిండియా.. రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. గ్రూప్-ఏలో భాగంగా ఢిల్లీ వేదికగా జరిగే మ్యాచ్‌లో నమీబియాతో అమీతుమీ తేల్చుకోనుంది. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో అతి కష్టం మీద గెలిచిన టీమిండియా.. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాలని భావిస్తోంది. ఆదివారమే ఢిల్లీకి చేరుకున్న టీమిండియా ముమ్మరంగా సాధన చేస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్ ఆడటం సందేహంగా మారింది. ప్రస్తుతం అతను ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు. అమెరికాతో మ్యాచ్‌లోనూ ఇదే సమస్యతో బ్యాటింగ్ చేసిన అభిషేక్ శర్మ ఫీల్డింగ్‌కు రాలేదు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న అభిషేక్ శర్మ మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌లో కనిపించలేదు. అభిషేక్ శర్మ ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడని బ్యాటింగ్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే మీడియాకు తెలిపాడు. మ్యాచ్‌కు ఇంకా రెండు రోజుల సమయం ఉందని, ఆ సమయానికి కోలుకుంటాడని ఆశిస్తున్నామని చెప్పాడు. మరోవైపు సంజూ శాంసన్ నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్‌తో కలిసి బ్యాటింగ్ సాధన చేశాడు. ఈ క్రమంలోనే నమీబియాతో మ్యాచ్‌లో సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ముందస్తు చర్యల్లో భాగంగా నమీబియాతో మ్యాచ్ నుంచి అభిషేక్ శర్మకు విశ్రాంతి కల్పించనున్నారు.న్యూజిలాండ్‌తో సిరీస్‌లో దారుణంగా విఫలమై తుది జట్టులో చోటు కోల్పోయిన సంజూ శాంసన్‌కు ఇది సువర్ణవకాశం. ఈ మ్యాచ్‌లో అతను భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగితే.. తుది జట్టులో కొనసాగుతాడు. ఓపెనర్లు ఇద్దరూ లెఫ్టార్మ్ బ్యాటర్లే అయిన నేపథ్యంలో సంజూ శాంసన్ ఫామ్‌లోకి వస్తే అతనికి ప్రాధాన్యత లభిస్తోంది.తీవ్ర జ్వరంతో అమెరికాతో మ్యాచ్‌కు దూరమైన జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అదే జరిగే మహమ్మద్ సిరాజ్‌పై వేటు పడనుంది. అమెరికాతో మ్యాచ్‌లో సిరాజ్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. అయినప్పటికీ బుమ్రా రీఎంట్రీతో అతను బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగితే అర్ష్‌దీప్ సింగ్ కూడా బెంచ్‌కే పరిమితమవుతాడు. అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ ఆడుతాడు.మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ బ్యాట్ ఝులిపించాల్సిన అవసరం ఉంది.నమీబియాతో తలపడే భారత తుది జట్టు(అంచనా) ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ/సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్/కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా/మహమ్మద్ సిరాజ్, వరుణ్ చక్రవర్తీ.



## ధోని ప్రపంచ రికార్డును సమం చేసిన డికాక్

ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026లో చిన్న జట్లు అద్భుతంగా రాణిస్తాయి. పెద్ద జట్లను దాదాపు ఓడించినంత పని చేస్తున్నాయి. మరోవైపు స్టార్ క్రికెటర్లు రికార్డుల వేటలో పడ్డారు. దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ క్వింటన్ డి కాక్ మాజీ భారత కెప్టెన్ ధోనీ ప్రపంచ రికార్డును సమం చేశాడు. కెనడాతో జరిగిన మ్యాచ్‌లో క్వింటన్ రెండు క్యాచ్‌లు అందుకున్నాడు. దీంతో డికాక్ టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్ల రికార్డులో ధోనీతో సమం చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో డికాక్ మొత్తం 32 వికెట్లలో భాగస్వామిగా ఉన్నాడు. ధోనీ కూడా తన టీ20 ఇంటర్నేషనల్ కెరీర్‌లో 32 మంది బ్యాటర్లను వికెట్ కీపింగ్ ద్వారా డిస్మిసల్స్ చేశాడు. ఇప్పుడు డి కాక్ చరిత్ర సృష్టించడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నెక్స్ట్ మ్యాచ్‌లో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించవచ్చు. పొట్టి ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక వికెట్లలో పాలు పంచుకున్న వికెట్ కీపర్ విషయానికి వస్తే.. టాప్ లో క్వింటన్ డికాక్, ఎంఎస్ ధోనీ ఉన్నారు. కమ్రాన్ అక్మల్ మూడో స్థానంలో, వెస్టిండీస్ దినేష్ రామదిన్ నాల్గవ స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కర, ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ ఐదవ స్థానంలో ఉన్నారు.కెనడాతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ప్రోటీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ అర్ధ సెంచరీ సాధించి 59 పరుగులు చేశాడు. రయాన్ రికల్టన్ 33 పరుగులు, డేవిడ్ మిల్లర్ 23 బంతుల్లో 39 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 19 బంతుల్లో 34 పరుగులు చేశారు. కెనడా బౌలర్ అంష్ పటేల్ మెరిశాడు. 31 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. 214 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కెనడా జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు మాత్రమే చేసింది. నవనీత్ ధాలివాల్ 64

## షమీ, సర్ఫరాజ్ ఖాన్‌లకు మొండిచేయి



భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు సంబంధించి ఆటగాళ్ల వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. ఈసారి ప్రకటించిన జాబితాలో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గ్రేడ్ తగ్గడం ఒక ఎత్తైతే.. స్టార్ పేసర్ మహమ్మద్ షమీ, యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ వంటి ప్లేయర్లకు అసలు కాంట్రాక్టే దక్కకపోవడం మరో ఎత్తు. గతంలో 34 మందికి చోటు కల్పించిన బీసీసీఐ, ఈసారి ఆ సంఖ్యను 30కి తగ్గించింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఒక నిర్దిష్ట సీజన్‌లో కనీసం నిర్ణీత సంఖ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడితేనే సెంట్రల్ కాంట్రాక్ట్‌కు అర్హత లభిస్తుంది. మహమ్మద్ షమీ, సర్ఫరాజ్ ఖాన్, ఇషాన్ కిషన్, ముకేశ్ కుమార్‌లు గత కాంట్రాక్ట్ సైకిల్‌లో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదు. షమీ గాయం కారణంగా సుదీర్ఘ కాలం దూరంగా ఉండగా, సర్ఫరాజ్ ఖాన్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నా తుది జట్టులో అవకాశం దక్కలేదు. దీంతో వీరికి కాంట్రాక్ట్ రెన్యూవల్ కాలేదు. ఇది షమీ కెరీర్‌పై సెలక్టర్ల ఆలోచనను స్పష్టం చేస్తోంది. ఈసారి గ్రేడ్-ఏ లో కేవలం శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా మాత్రమే చోటు దక్కించుకున్నారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గ్రేడ్-బీ కి పరిమితమయ్యారు. వీరు కేవలం ఒకటి లేదా రెండు ఫార్మాట్లకే పరిమితం కావడం లేదా భవిష్యత్తు ప్రణాళికల్లో యువ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఈ మార్పు జరిగినట్లు తెలుస్తోంది.

## వరుసగా వికెట్లు కోల్పోవడమే మా ఓటమిని శాసించింది

### మ్యాచ్ అనంతరం అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్

పవర్ ప్లేలో వరుసగా వికెట్లు కోల్పోవడం తమ ఓటమిని శాసించిందని అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ అన్నాడు. ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ అద్భుతంగా ఆడాడని చెప్పిన రషీద్ ఖాన్.. సూపర్ ఓవర్‌లో కాస్త తెలివిగా బ్యాటింగ్ చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ఉత్కంఠగా సాగిన తమ రెండో మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్ డబుల్ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైంది. సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌ను అఫ్గానిస్థాన్ చేజార్చుకుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే డబుల్ సూపర్ ఓవర్‌లో గెలిచిన తొలి జట్టుగా సౌతాఫ్రికా చరిత్ర సృష్టించింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రషీద్ ఖాన్.. తమ ఆటగాళ్ల ప్రదర్శనను కొనియాడాడు. 'మా బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. 10 ఓవర్లలోనే 100 పరుగులు చేసిన సౌతాఫ్రికాను 190 పరుగుల లోపు కట్టడి చేయడం మాములు విషయం కాదు. మా బౌలర్లు అద్భుతమైన పోరాట పటిమను కనబర్చారు. గుర్బాజ్ తనదైన శైలిలో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. మాకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చాడు. పవర్‌ప్లే చివర్లో వరుసగా మూడు వికెట్లు కోల్పోవడం మమ్మల్ని వెనక్కి నెట్టింది. దాంతో గుర్బాజ్ కూడా కాస్త ఒత్తిడికి గురై నెమ్మదించాల్సి వచ్చింది. అయినప్పటికీ సూపర్ ఓవర్‌లో 3 సిక్సర్లు కొట్టి మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లడం అద్భుతం.సూపర్ ఓవర్‌లో మేం కాస్త తెలివిగా బ్యాటింగ్ చేయాల్సింది. మాకు విజయవకాశాలు లభించాయి. కానీ బ్యాటింగ్ చేసేటప్పుడు ఇంకాస్త తెలివిగా వ్యవహరించి ఉండాల్సింది. ఒక మంచి డ్రైవ్ లేదా ఒక మంచి బంతి.. ఫలితాన్ని మార్చేసేవి. 1 బంతికి 5 పరుగులు అంటే అది ఎవరికైనా సాధ్యమే. ఈ మ్యాచ్ నుంచి మేం నేర్చుకోవాల్సింది చాలా ఉంది.గత ఏడాదిన్నర కాలంగా ఈ ఒక్క మ్యాచ్ గెలిచి తదుపరి రౌండ్‌కు వెళ్లాలని కష్టపడ్డాం. ఇది చాలా నిరాశ కలిగించే విషయం. కుర్రాళ్ళను మళ్ళీ మానసికంగా సిద్ధం చేయడం కష్టం. కానీ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆత్మగౌరవం కోసం ఆడాలి. మా దేశ ప్రజలు మా నుంచి విజయాలను కోరుకుంటున్నారు. వచ్చే మ్యాచ్‌లో మరింత దృఢమైన మనస్తత్వంతో..గొప్ప ప్రణాళికలతో బరిలోకి దిగుతాం.'అని రషీద్ ఖాన్ చెప్పుకొచ్చాడు.




## అభిషేక్ శర్మకు అనారోగ్యం!!

ఫిబ్రవరి 12న జరిగే టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్, నమీబియా ఆడనున్నాయి. ఈ మ్యాచ్‌కు సన్నద్ధమవుతున్న టైంలో ఓపెనర్ అభిషేక్ శర్మ అనారోగ్యానికి గురయ్యాడనే వార్త అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. భారత జట్టు తదుపరి మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతుంది, అక్కడ మంగళవారం ఆటగాళ్లు ప్రాక్టీస్ చేశారు. అయితే, అభిషేక్ శర్మ ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. మంగళవారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో టీం ఇండియా ఆటగాళ్లు చాలా మంది పాల్గొన్నారు. గాయం నుంచి కోలుకున్న ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఢిల్లీలో జట్టుతో చేరాడు. సుందర్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనిపించాడు. అభిషేక్ శర్మ ఇంకా అనారోగ్యంతో ఉన్నాడని కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ పేర్కొన్నాడు. అనారోగ్యంతోనే అతను అమెరికాతో జరిగిన మ్యాచ్ ఆడాడని తెలిపారు. భారత కోచ్ ర్యాన్ టెన్ డోస్చాట్ మాట్లాడుతూ, "అభిషేక్ శర్మ ప్రస్తుతం కడుపు నొప్పితో బాధపడుతున్నాడు.



## డబ్బు కోసమే పాక్ దిగివచ్చింది: హర్భజన్ సింగ్




టీ20 వరల్డ్ కప్ 2026లో ఫిబ్రవరి 15న జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై నెలకొన్న హైడ్రామా ముగిసింది. మొదట ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని భీష్మించుకు కూర్చున్న పాకిస్థాన్, చివరి నిమిషంలో యూ-టర్న్ తీసుకుంది. ఈ నిర్ణయంపై భారత మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, సౌరవ్ గంగూలీ, మదన్ లాల్ వంటి ప్రముఖులు తమదైన శైలిలో స్పందించారు. పాక్ వెనక్కి తగ్గడానికి ప్రధాన కారణం డబ్బు, ఐసీసీ జరిమానాల భయమేనని వారు విశ్లేషిస్తున్నారు.టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ పాకిస్థాన్ నిర్ణయాన్ని తీవ్రంగా ఎద్దేవా చేశారు. "భారత్ లేకపోయినా ఈ టోర్నీ సాగుతుంది కానీ, భారత్ లేకపోతే ఏదీ జరగదు అన్న నిజాన్ని పాకిస్థాన్ ఆలస్యంగా గుర్తించింది. బంగ్లాదేశ్‌కు మద్దతు ఇస్తున్నామని, భారత్‌తో ఆడబోమని గొప్పలు చెప్పుకున్నారు. కానీ ఈ మ్యాచ్ ఆడకపోతే వచ్చే ఆర్థిక నష్టం, ఐసీసీ విధించే జరిమానాలు, భవిష్యత్తులో టోర్నీల ఆతిథ్య హక్కులు కోల్పోతామనే భయం వారిని ఉక్కిరిబిక్కిరి చేశాయి. అందుకే ఇప్పుడు గత్యంతరం లేక దారిలోకి వచ్చారు" అని భజ్జీ ఎఎన్ఐతో మాట్లాడుతూ పేర్కొన్నారు.మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. క్రీడలను, రాజకీయాన్ని విడివిడిగా చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత్-పాక్ మ్యాచ్‌లు ఎప్పుడూ ఉత్సాహాన్నిస్తాయి.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక







# ఇక డాక్టర్ శ్రీలీల..
## ఎంబిబిఎస్ పట్టా పుచ్చుకున్న నటి

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన ఘట్టాన్ని పూర్తిచేసుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారారు. తన మెడికల్ డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసిన శ్రీలీల తాజాగా కాన్వొకేషన్ వేడుకలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు ఫొటోలు వైరల్‌గా మారాయి. నిజానికి శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత గారిని స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేశారు. గత ఏడాది చేతినిండా సినిమాలతో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన లక్ష్యం కోసం చదువుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కోసారి రోజంతా షూటింగ్‌లతో బిజీగా ఉంటూనే, విరామ సమయంలో పుస్తకాలు చదువుతూ ఆమె పడ్డ శ్రమ ఇప్పుడు ఫలించింది. చిన్నతనంలో తన అమ్మమ్మ అనారోగ్యం పాలైనప్పుడు ఒక వైద్యురాలిగా సేవ చేయాలన్న తన కోరికను ఆమె నేడు నెరవేర్చుకున్నారు.

# తొలి జీతంతో స్కూలు ప్రారంభం
## - నటి మోనాలిసా కీలక నిర్ణయం

మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన 'కుంభమేళా బ్యూటీ' మోనాలిసా ఇప్పుడు తన జీవితంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తన మొదటి సినిమా నుంచి వచ్చే రెమ్యునరేషన్‌తో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణ జీవితం నుంచి సినీ రంగం వరకు ఆమె చేసిన ఈ ప్రయాణం ఇప్పుడు ఎంతో మందికి ప్రేరణగా మారింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సమయంలో మోనాలిసా దండలు అమ్ముతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెకు అనూహ్యంగా సినిమా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె సినీ పరిశ్రమలో అడుగుపెట్టి వరుస చిత్రాలతో బిజీగా మారింది. ఇటీవల ఆమె తొలి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావోద్వేగానికి గురైంది. సినీ ప్రపంచంలోకి వచ్చినా తన పాత జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోనని, ఆ అనుభవాలే తనకు బలం ఇచ్చాయని తెలిపింది. ఇటీవల మోనాలిసా మళ్లీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి గంగా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. తన జీవితాన్ని మార్చిన ఆ స్థలానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజానికి తిరిగి ఏదో చేయాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో బాలికల కోసం పాఠశాల స్థాపించాలన్నదే తన కల అని చెప్పింది. ఆ ప్రాంతాల్లో అమ్మాయిలకు సరైన విద్యావకాశాలు లేవని, చదువు లేక వెనుకబడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాలికల విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, అందుకే తన సంపాదనను వ్యక్తిగత సౌకర్యాల కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం వినియోగించాలనుకుంటున్నానని మోనాలిసా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆమె మూడు సినిమాలతో బిజీగా ఉంది. అందులో రెండు తెలుగు చిత్రాలు కాగా, మరోటి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్'. సినీ రంగంలో ఎదుగుతూ సమాజానికి సేవ చేయాలన్న ఆమె సంకల్పం నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.






# నిఖిల్ స్వయంభు టీజర్ విడుదల

యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో, 3ఆ ఫార్మాట్‌లో రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ క్రీస్తుశకం 985 నాటి పరాక్రమవంతుడైన యోధుడిగా కనిపిస్తున్నారు. భారీ సెట్టింగ్‌లు, అద్భుతమైన పీరియడ్ వార్ సీక్వెన్స్‌లతో కూడిన ఈ టీజర్, నిఖిల్ మేకోవర్ మరియు ఆయన యుద్ధ విన్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించింది. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విజువల్స్ సమకూర్చారు. 'కార్తికేయ-2' విజయం తర్వాత నిఖిల్ నటిస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

# పవన్, సురేందర్ రెడ్డి కాంబో
## పక్కా మాస్ ఎంటర్టైనర్ మూవీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్ట్ గురించి ఫిలిం నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సురేందర్ రెడ్డి అంటే స్టైలిష్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాడు. కానీ ఈసారి పవన్ కళ్యాణ్ కోసం ఆయన తన పంథాను పూర్తిగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. పవన్ చేసిన యాక్షన్ సినిమా కంటే భిన్నంగా గతంలో సురేందర్ రెడ్డి అందించిన 'కిక్', 'రేసుగుర్రం' తరహాలో పక్కా హై-వోల్టేజ్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను పవన్ కోసం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే మేనరిజమ్స్‌తో కూడిన వినోదాన్ని వెలికితీయడమే లక్ష్యంగా రచయిత వక్కంతం వంశీ ఈ స్క్రిప్ట్‌ను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రభాస్ 'ఫౌజీ' సినిమా హీరోయిన్ ఇమాన్వీ పేరు ప్రముఖంగా వినిపిస్తుండటం విశేషం. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్‌డేట్ ఏమిటంటే, ఇందులో పవన్ కళ్యాణ్‌కు తమ్ముడిగా ఒక యువ అగ్ర హీరో నటించే అవకాశం ఉందని, అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో సాగే పక్కా మాస్ మూవీగా ఇది ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. నిర్మాత రామ్ తాళ్లూరి దాదాపు రూ. 250 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన రాజకీయ బాధ్యతల నడుమ షూటింగ్‌లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 2026 మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించి, 2027 సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ పక్కా ఎ÷-లాన్‌తో ఉన్నారు. ఇప్పటికే పవన్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మార్చి 26, విడుదల

# ఓటిటిలోనూ దురంధర్ దూకుడు

ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. దాదాపు రెండు నెలలు థియేటర్‌లలో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'ధురంధర్'.. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ (ఔ౹బ్గౌ÷తిలీ) వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు అందుబాటులోకి వచ్చింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన తొలిరోజు నుంచే వ్యూస్‌లో సత్తా చూపిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంటోంది. పదిరోజుల్లో ఈ సినిమాకు దాదాపు 16 మిలియన్ల వ్యూస్ (15.9) వచ్చినట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. మొదటి మూడు రోజుల్లోనే 7.6మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్-10 నాన్ ఇంగ్లీష్ ఫిల్మ్ జాబితాలో నెం.1 స్థానంలో నిలిచిన 'ధురంధర్'. ఫిబ్రవరి 2 నుంచి 8 వరకూ 8.2 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఏకంగా 11 దేశాల్లో నం.1 స్థానంలో కొనసాగుతోంది.తొలిభాగం సూపర్ హిట్ కావడంతో చిత్రబృందం రెట్టింపు ఉత్సాహంతో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొదటి భాగానికి మించి ఇది విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత జ్యోతి దేశ్‌పాండే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తొలి చిత్రానికి కొనసాగింపుగా 'ధురంధర్2' రెడీ అవుతోంది. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ పార్ట్2పై అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.





Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com